WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 14 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 166
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నేడు నీట్ యూజీ 2025 ఫలితాలు

హైదరాబాద్,జూన్13(సాక్ష్యం): దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో అడ్మిషన్ కోసం నిర్వహించే నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు నేడు జూన్ 14న విడుదల కానున్నాయి. ఇప్పటికే కీ విడుదల కాగా తుది ఫలితాలతో పాటు ర్యాంకు కార్డు, కట్ ఆఫ్ మార్కుల వివరాలు వెలువడనున్నాయి. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం ఎన్టీఏ ప్రతి యేటా నిర్వహించే నీట్ యూజీ 2025

మిగతా 5 లో..



## జూలైలో సర్పంచ్ ఎన్నికలు !!

### మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్13(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కసరత్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్క చేసిన ప్రకటన ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది.

మిగతా 5 లో..


ఇజ్రాయెల్ , ఇరాన్ యుద్ధంపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ మెరుపుదాడులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇరాన్‌కు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికి ఉపయోగించుకోలేదని , అమెరికాతో అణు ఒప్పందం చేసుకోకుంటే ఆ దేశాన్ని ఎవరు కాపాడాలేరని అన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. ఇజ్రాయెల్ దాడులను ట్రంప్ స్వాగతించారు. అయితే అమెరికా అండ తోనే ఇజ్రాయెల్ రెచ్చిపోతోందని , దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సుప్రీం లీడర్ ఖొమేనీ హెచ్చరించారు. యుద్ధాన్ని ఇజ్రాయెల్ ప్రారంభించిందని , తాము దానికి సరైన రీతిలో ముగింపు పలుకుతామన్నారు. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో 78 మంది చనిపోయినట్టు ఇరాన్ ప్రకటించింది. 329 మందికి గాయాలైనట్టు వెల్లడించింది. అంతేకాకుండా ఇరాన్‌కు చెందిన ఆరుగురు టాప్ ఆర్మీ కమాండర్లు దాడిలో చనిపోయినట్టు తెలిపింది. అయితే ట్రంప్ తీరుపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికాతో చర్చలను నిలిపివేస్తునట్టు ప్రకటించింది.

# ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర యుద్ధం

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

- అణుస్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు
- మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి
- ఇరాన్ అణు శాస్త్రవేత్తలు కూడా మరణించినట్లు వెల్లడి
- ఇరుదేశాల తీవ్ర హెచ్చరికలు!
- ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్
- ఇజ్రాయెల్‌కు మద్దతుగా బ్రిటన్ , ఫ్రాన్స్ , జోర్డాన్
- దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్ దాడులు
- ఒకేసారి 800 డ్రోన్లను ప్రయోగించిన ఇరాన్
- ఆపరేషన్ ట్రూ ప్రామిస్ -3 పేరిట దాడులు





టెహ్రాన్,జూన్13(సాక్ష్యం): ఇరాన్ రాజధాని టెహ్రాన్ పై ఇజ్రాయిల్ మెరుపులు దాడులతో విరుచుకుపడింది. శుక్రవారం ఇరాన్ లోని నటాంజ్ యురేనియం కేంద్రంతో సహా కీలకమైన ఇరానియన్ అణు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు చేసింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయిల్ జరిపిన ఈ వైమానిక దాడుల్లో ఇరాన్ అత్యున్నత సైనిక అధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బాఘేరితోపాటు– ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి మేజర్ జనరల్ హోస్సేన్ సలామి, ఇతర సీనియర్ అధికారులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దీంతో ఇరాన్ సైన్యానికి భారీ దెబ్బ తగిలింది. కాగా, ఈ దాడులపై స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ.. ఇజ్రాయిల్ పై ప్రతీకారం తీర్చుకుంటామని.. కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ శుక్రవారం తెల్లవారుజామున చేసిన దాడులతో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆ దేశ మిలిటరీ చీఫ్

మిగతా 5 లో..

# ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య

- ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం
- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్,జూన్13(సాక్ష్యం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని

మిగతా 5 లో..



# విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

## ఒక్కసారిగా వేయి డిగ్రీల ఉష్ణోగ్రత విడుదల

- సహాయక చర్యలకు తీవ్ర విఘాతం
- సహాయక చర్యలు పర్యవేక్షించిన అధికారుల వెల్లడి
- బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు
- పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి
- ఎయిర్ ఇండియాకు డీజీసీఏ ఆదేశాలు
- ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం
- దర్యాప్తులో కీలకం కానున్న డేటా





అహ్మదాబాద్,జూన్13(సాక్ష్యం): గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు– పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2–2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ

మిగతా 5 లో..

## విజయ్ మన మధ్యలో లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేను

- పాలనలో తనదైన ముద్ర వేసిన నేత రూపానీ
- విజయ్ రూపానీ కుటుంబానికి మోడీ పరామర్శ
- అహ్మదాబాద్‌కు ప్రధాని
- ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ
- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్,జూన్13(సాక్ష్యం): ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ మాజీ సీఎం విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అసువులు బాసిన వాళ్లలో విజయ్ రూపానీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాదం నేపథ్యంలో గుజరాత్ వెళ్లిన ప్రధాని మోదీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగారు. అనంతరం

మిగతా 5 లో..

## ప్రభుత్వ ఉద్యోగులకు భారీ శుభవార్త..

### 3.64 శాతం డీఏ పెంపు జీఓ విడుదల


హైదరాబాద్,జూన్13(సాక్ష్యం): ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించింది. ఇటీవల మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్న ప్రకారం కరువు భత్యానికి సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే ఒక డీఏ ప్రకటిస్తామని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం డీఏను విడుదల చేసింది. 3.64 శాతం కరువు భత్యం

మిగతా 5 లో..

## నగరంలో పలుచోట్ల వర్షం

### చురుకుగా కదులుతున్న రుతుపవనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచన

హైదరాబాద్,జూన్13(సాక్ష్యం): నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు– మోస్తరు



మిగతా 2 లో..

# మరోసారి నోటీసులు

- 16న విచారణకు రండి
- కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు
- ఏసీబీ కేసుల్లో నిజాలు తేలుద్దామా?
- లై డిటెక్టర్ పరీక్షకు సీఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్‌వేదికగా సవాల్ విసిరిన కేటీఆర్
- కక్షసాధింపు చర్య అని కవిత విమర్శలు
- ఏసీబీ నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే
- యధేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు




హైదరాబాద్,జూన్13(సాక్ష్యం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరవుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ–ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

మిగతా 5 లో..

# సంపాదకీయం

## మితిమీరిన ట్రంపరితనం !

ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్‌ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిటిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తలను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరిం చింది. అయితే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷- ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు. అయితే మూర్ఖుల నిర్ణయాలకు ప్రజలు బలి కావాల్సి ఉంటుంద్న నిజానన్ని ట్రంప్ రుజువు చేస్తున్నారు.

## నగరంలో పలుచోట్ల వర్షం

**మొదటిపేజీ తరువాయి..**

నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు- వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది.



రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహాక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ, ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతా ల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్య లు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంట ర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉ న్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ- వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ- నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.



# బహిరంగ ప్రకటన

## ఆభరణాల వేలం కమ్ ఆహ్వాన నోటీసు

రిజిష్టర్డ్ ఆఫీస్ : 601 & 602, పెనిన్‌సూల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పెరల్, ముంబాయి - 400 013.

**DCB BANK**

DCB బ్యాంక్ లిమిటెడ్ (DCB బ్యాంక్) తో తాకట్టు పెట్టిన ఆభరణాలకు వ్యతిరేకంగా DCB బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన సౌకర్యాలలో మొత్తం బకాయిలను చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడ్డాయి. వారు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున మేము తాకట్టు పెట్టిన ఆభరణాల వేలం నిర్వహించాల్సి వచ్చింది. ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(లు) తొలగించడానికి / వేలం తేదీ(లు) మార్చడానికి DCB బ్యాంక్ లిమిటెడ్‌కు అధికారం ఉంది. వేలం https://egold.auctiontiger.net ద్వారా **21.06.2025**న మధ్యాహ్నం **12:00** నుండి **03:00** గంటల వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది.

| క్రమ సంఖ్య | కస్టమర్ ఐడి | కస్టమర్ పేరు | లొకేషన్ / స్థలం |
|---|---|---|---|
| 1 | 101927800 | నేలకొండ రాఘవేందర్ రావు | వరంగల్ |
| 2 | 105391249 | బైరి సంతోష్ కుమార్ | వరంగల్ |
| 3 | 105071846 | కోడిపెల్లి రేణుక | వరంగల్ |
| 4 | 103263490 | కైత సరిత | వరంగల్ |
| 5 | 104453377 | బైకాని శ్రావణ్ కుమార్ | వరంగల్ |
| 6 | 106625237 | మహ్మద్ అమర్ | వరంగల్ |
| 7 | 107418952 | గండ్రాతి వాసంతి | వరంగల్ |
| 8 | 103172861 | దండి అంజయ్య | వరంగల్ |
| 9 | 105078640 | మంద కరుణాకర్ | వరంగల్ |
| 10 | 101143716 | వరయోగుల విశ్వ మోహన్ | వరంగల్ |
| 11 | 107649311 | పెనుకుల ప్రణీత్ | వరంగల్ |
| 12 | 101692777 | కసం సంపత్ కుమార్ | వరంగల్ |
| 13 | 107717270 | మజన్ ప్రకాష్ | వరంగల్ |
| 14 | 102809455 | వెలేగటి రాజి రెడ్డి | వరంగల్ |
| 15 | 15109374 | జిల్లావిజయ్ కుమార్ | వరంగల్ |
| 16 | 102872097 | ఈగం సరిత | వరంగల్ |
| 17 | 106000603 | కొమ్ము ప్రసన్న | వరంగల్ |
| 18 | 102345320 | సిరిమల్ల చెన్నమల్లు | వరంగల్ |
| 19 | 100462302 | చందన కృష్ణ కుమార్ | హైదరాబాద్ |
| 20 | 103335692 | దేవకరణ్ యాదవ్ | హైదరాబాద్ |
| 21 | 102630387 | నుస్రత్ బేగం | హైదరాబాద్ |
| 22 | 107703325 | షేక్ రఫీక్ | హైదరాబాద్ |
| 23 | 106271602 | బిధానియా అరవింద్ సింగ్ | హైదరాబాద్ |
| 24 | 103533514 | యువరాజ్ సింగ్ | హైదరాబాద్ |
| 25 | 105327133 | కండూరి దుర్గేష్ | హైదరాబాద్ |
| 26 | 106201035 | మహమ్మద్ అర్షద్ ఉద్దీన్‌ఆఫ్ | హైదరాబాద్ |
| 27 | 104849856 | కందవల్లి థియోడర్ హెరల్ | హైదరాబాద్ |
| 28 | 106977857 | మేకల నాగరాజు | హైదరాబాద్ |
| 29 | 107542901 | బుర్ల వెంకట ఆంజనేయులు | హైదరాబాద్ |
| 30 | 105976124 | రేసు భరత్ కుమార్ | హైదరాబాద్ |
| 31 | 100991180 | చెల్లింగి దుర్గా ప్రసాద్ | హైదరాబాద్ |
| 32 | 105953772 | మద్దెల వినీల | హైదరాబాద్ |
| 33 | 105541088 | మహమ్మద్ రహమత్ ఉల్లా | హైదరాబాద్ |
| 34 | 106208816 | చెల్లింగి నాగ పుణ్య రన్ | హైదరాబాద్ |
| 35 | 50004662 | డాక్టర్ శరత్ చంద్ర బొంత | హైదరాబాద్ |
| 36 | 106011591 | ఫౌజియా అబ్బాస్ | హైదరాబాద్ |
| 37 | 107583241 | వుప్పునూతల రవి కిరణ్ | హైదరాబాద్ |
| 38 | 107382902 | ఘాటం నవీన్ కుమార్ | హైదరాబాద్ |
| 39 | 107467195 | తిర్లాపురం సులోచన | హైదరాబాద్ |
| 40 | 107363844 | తాళ్లపల్లి అఖిల్ కుమార్ | హైదరాబాద్ |
| 41 | 107805436 | కొలిపాక సందీప్ | హైదరాబాద్ |
| 42 | 102780205 | ఎరుకల రజిత | హైదరాబాద్ |
| 43 | 106985555 | రంగాపురం తిరుపతి | హైదరాబాద్ |
| 44 | 106626091 | M భూమిక | హైదరాబాద్ |
| 45 | 107642439 | జి నవీన్ | హైదరాబాద్ |
| 46 | 104745172 | పగడాల నాగరాజు | హైదరాబాద్ |
| 47 | 100941796 | మచ్చ మణెమ్మ | హైదరాబాద్ |
| 48 | 102866938 | గుండ్ల బాలకృష్ణ రెడ్డి | హైదరాబాద్ |
| 49 | 107355841 | గుణశెట్టి చిన్నమ్మడు | హైదరాబాద్ |
| 50 | 101104572 | జడం అశోక్ కుమార్ | హైదరాబాద్ |
| 51 | 101271092 | తండా సాయికుమార్ గౌడ్ | హైదరాబాద్ |
| 52 | 101202420 | మెండే మన్మోహన్ యాదవ్ | హైదరాబాద్ |
| 53 | 102812578 | కోలా శ్రీధర్ | హైదరాబాద్ |
| 54 | 105436640 | మహమ్మద్ సమీర్ | హైదరాబాద్ |
| 55 | 107210142 | వి కిర్బాకరన్ | హైదరాబాద్ |
| 56 | 106521631 | మెట్టు అరిహంత్ రెడ్డి | హైదరాబాద్ |
| 57 | 102768681 | యాట జయకృష్ణ | వరంగల్ |
| 58 | 105034780 | అరబటి రవీందర్ | వరంగల్ |
| 59 | 105236081 | ముద్దమల్ల భాగ్యలక్ష్మి | వరంగల్ |
| 60 | 106916752 | బత్తుల బిక్షపతి | వరంగల్ |
| 61 | 105613333 | ఎం.రుబీనా | వరంగల్ |
| 62 | 102019265 | ఆండ్ర స్వర్ణలత | వరంగల్ |
| 63 | 105556264 | గడ్డం రఘువంశీ | వరంగల్ |
| 64 | 103400176 | దురేనాజ్ | వరంగల్ |
| 65 | 102877420 | బొజ్జ సంజయ్ సేన | వరంగల్ |
| 66 | 105969730 | సయ్యద్ అఫ్తాబ్ హస్నన్ అలీ | వరంగల్ |
| 67 | 103802319 | పడిగె ప్రభాకర్ | వరంగల్ |
| 68 | 103554014 | బానోత్ సోనీ | వరంగల్ |
| 69 | 102448844 | కొడకండ్ల వైష్ణవి | వరంగల్ |
| 70 | 102858090 | పరసా బోసు బాబు | హైదరాబాద్ |
| 71 | 103794729 | మయాంక్ యశ్వంత్ పంచల్ | హైదరాబాద్ |
| 72 | 106788379 | యేసుపోగు సాయి | హైదరాబాద్ |
| 73 | 107071182 | అర్జున్ గారు నవీన్ కుమార్ | హైదరాబాద్ |
| 74 | 107280226 | అబ్దుల్ ఖలీల్ | హైదరాబాద్ |
| 75 | 107373383 | జిల్లోజు బేబీ | హైదరాబాద్ |
| 76 | 103336416 | లక్ష్మీ తురోతు | హైదరాబాద్ |
| 77 | 105699608 | శ్రీరాములు రాములు | హైదరాబాద్ |
| 78 | 107714491 | పొగడదండ రవికుమార్ | హైదరాబాద్ |
| 79 | 101295679 | మల్లేష్ అదుల్లా | హైదరాబాద్ |
| 80 | 102220521 | జి వెంకటేష్ | హైదరాబాద్ |
| 81 | 101472564 | డిబి అనురాధ | హైదరాబాద్ |
| 82 | 102798470 | అజ్జల్ సంపత్ కుమార్ | హైదరాబాద్ |
| 83 | 107623089 | అయేషా హసన్ | హైదరాబాద్ |
| 84 | 107401878 | మచ్చా నాగచరణ్ | హైదరాబాద్ |
| 85 | 102613066 | అయేలి ప్రవీణ్ గౌడ్ | హైదరాబాద్ |
| 86 | 103178514 | వాడపల్లి సాయి కుమార్ | హైదరాబాద్ |
| 87 | 104931028 | పీట్ల ఆంజనేయులు | హైదరాబాద్ |
| 88 | 101184692 | పగుడాల శ్రీరాములు | హైదరాబాద్ |
| 89 | 102916002 | పోల్ మహేష్ | హైదరాబాద్ |
| 90 | 107805032 | బేడం మంధాకిని | హైదరాబాద్ |
| 91 | 107400574 | ముప్పాల జ్యోతి | హైదరాబాద్ |
| 92 | 106004935 | కొనుగంటి నాగిరెడ్డి | హైదరాబాద్ |
| 93 | 107320614 | వరికుప్పల సాయికిరణ్ | హైదరాబాద్ |
| 94 | 107460556 | న్మైన్య | హైదరాబాద్ |
| 95 | 106424805 | సామల వినయ్ | హైదరాబాద్ |
| 96 | 106857653 | మసరత్ ఖాటూన్ | హైదరాబాద్ |
| 97 | 107422311 | మునివర పవన్ రాజు | హైదరాబాద్ |
| 98 | 106488247 | ఎ అలివేలు | హైదరాబాద్ |
| 99 | 106801692 | బూర్గుల జ్యోతి | హైదరాబాద్ |
| 100 | 102870596 | వెంకటేశ్వర్లు కందునూరి | హైదరాబాద్ |
| 101 | 107047371 | కంకిపాటి పవన్ కుమార్ | హైదరాబాద్ |
| 102 | 100166954 | వెంకట్ రెడ్డి మానెం | హైదరాబాద్ |
| 103 | 107635986 | మొగిలి మహేష్ | హైదరాబాద్ |
| 104 | 107322032 | చెరుకుపల్లి ప్రేమ్ కుమార్ | హైదరాబాద్ |
| 105 | 105802843 | పగిళ్ల నవీన్ | హైదరాబాద్ |
| 106 | 101074270 | బి ప్రేమ లత | హైదరాబాద్ |
| 107 | 100341453 | మోహన్ రావు N T | హైదరాబాద్ |
| 108 | 102912970 | వాసపల్లి లలిత | హైదరాబాద్ |
| 109 | 106492307 | అక్కలాదేవి బాలాజీ | హైదరాబాద్ |
| 110 | 106488633 | యడ్ల హరీష్ | హైదరాబాద్ |
| 111 | 106175492 | సిద్ది ఆంజనేయచారి | హైదరాబాద్ |
| 112 | 100198726 | మన్నె రాంరెడ్డి | హైదరాబాద్ |
| 113 | 101592397 | సిరిసిల్ల మహేష్ కుమార్ | హైదరాబాద్ |
| 114 | 104412437 | షేక్ సర్దార్ హుస్సేన్ | హైదరాబాద్ |
| 115 | 107271777 | చెరుకూరు శ్వేత | హైదరాబాద్ |
| 116 | 102915147 | బొంకూరు రాజేష్ | హైదరాబాద్ |
| 117 | 105564288 | చిటిపోతు నారయ్య | హైదరాబాద్ |
| 118 | 106786504 | మాదిగ మనోహర | హైదరాబాద్ |
| 119 | 106303126 | సాయిపోగు శ్రీలత | హైదరాబాద్ |
| 120 | 100160421 | గుడ్డేటి సుజాత | హైదరాబాద్ |
| 121 | 106710831 | వినోద్ జైన్ | హైదరాబాద్ |
| 122 | 107779978 | బానోత్ నగేష్ | హైదరాబాద్ |
| 123 | 106233418 | సంగనమోని శోభ | హైదరాబాద్ |
| 124 | 106244726 | బిజ్జ రాజేష్ | హైదరాబాద్ |
| 125 | 106594630 | ధారాసింగ్ హిరామన్ జాదవ్ | హైదరాబాద్ |
| 126 | 104256641 | వేల్పుల భువన చంద్ర | హైదరాబాద్ |
| 127 | 106746360 | మహ్మద్ రషీద్ | హైదరాబాద్ |
| 128 | 102859326 | కోట చంద్ర శ్రీనివాస్ | హైదరాబాద్ |
| 129 | 101384587 | ఎ చంద్రశేఖర్ వర్మ | హైదరాబాద్ |
| 130 | 105232097 | చెల్లింగి సింహాచలం | హైదరాబాద్ |
| 131 | 102806514 | తుమ్మడుపు భవానీ | హైదరాబాద్ |
| 132 | 106240202 | మొహమ్మద్ ముజీబ్ | రేకుర్తి |
| 133 | 106506154 | నునావత్ సంతోష్ | రేకుర్తి |
| 134 | 104418866 | సబా సబ్రీన్ | రేకుర్తి |
| 135 | 106302595 | కొండబత్తిని కృష్ణ చాయ్ | రేకుర్తి |
| 136 | 105986796 | కోరె సంధ్య | రేకుర్తి |
| 137 | 103835190 | కొండబత్తిని మురళి | రేకుర్తి |
| 138 | 102628813 | బతిని అనూష | రేకుర్తి |
| 139 | 101980085 | కొన్నావేణుగోపాల్ రెడ్డి | రేకుర్తి |
| 140 | 107394511 | చాట్ల శ్రీధర్ | రేకుర్తి |
| 141 | 102011805 | దుర్శెట్టి సదానందం | రేకుర్తి |
| 142 | 106660156 | అస్తపురం జయశ్రీ | రేకుర్తి |
| 143 | 102685094 | మహమ్మద్ కుబ్రా బేగం | పెద్దతండా |
| 144 | 102008599 | దరిపల్లి వీరవెంకట | పెద్దతండా |
| 145 | 102925275 | చదలవాడ వెంకటేశ్వర | హైదరాబాద్ |
| 146 | 106667935 | టేకేమూడ్ పాండు | హైదరాబాద్ |
| 147 | 101446006 | బావోజుల కిరణ్ కుమార్ | హైదరాబాద్ |
| 148 | 105363441 | గుంటూరు వెంకట కిషోర్ | హైదరాబాద్ |
| 149 | 102680777 | అనుగుల వాణి | సూర్యాపేట |
| 150 | 107821166 | కెక్కిరేణి అనుదీప్ | సూర్యాపేట |
| 151 | 105185284 | బైరబోయిన రవి | సూర్యాపేట |
| 152 | 107134375 | నల్ల శ్రవణ్ కుమార్ | నిర్మల్ |
| 153 | 102845467 | ఏపూరి లక్ష్మి | నిర్మల్ |
| 154 | 106852515 | నగరిగారి హేమలత | మోతే |
| 155 | 106241239 | ఓరగంటి ధరి | మోతే |
| 156 | 103006776 | గుండేటి సునీత | మోతే |
| 157 | 105453296 | సువర్ణ రాజు నడిమెట్ల | మోతె |
| 158 | 104745284 | మన్నం వెంకటేష్ | మోతే |
| 159 | 105474761 | భూక్య తిరుపతి | మోతే |
| 160 | 107614219 | మాదాసు రాజేందర్ | మోతే |
| 161 | 103074661 | లంకాదాసరి వర్షిణి | మోతే |
| 162 | 102024831 | అముదాపురం శ్యామ్ రావు | కొత్తపల్లి |
| 163 | 106986434 | గంగారపు మహేష్ | కొత్తపల్లి |
| 164 | 101637235 | మహ్మద్ అంకూస్ | కొత్తపల్లి |
| 165 | 107528449 | ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి | కొత్తపల్లి |
| 166 | 102868030 | జడల వెంకటేష్ | కొత్తపల్లి |
| 167 | 106745070 | పెద్ద బోయిని హరీష్ | కొత్తపల్లి |
| 168 | 101639108 | మేడిపెల్లి రవీందర్ | కొత్తపల్లి |
| 169 | 101637241 | విజయగిరి సునీత | కొత్తపల్లి |
| 170 | 105895950 | నాంపెల్లి రమేష్ | కొత్తపల్లి |
| 171 | 102874744 | తాళ్లపల్లి ఎ కుమార్ | కొత్తపల్లి |
| 172 | 107629897 | లకుం రాజమణి | కొత్తపల్లి |
| 173 | 104389255 | పోల్సాని లింగారావు | కొత్తపల్లి |
| 174 | 102935363 | బాలబత్తుల సురేష్ | కొత్తపల్లి |
| 175 | 106686470 | మోతే వైష్ణవి | కొత్తపల్లి |
| 176 | 104262387 | ఎండీ సోహైల్ | నర్సాపూర్ |
| 177 | 105651603 | కొలుపుల నరేష్ | నర్సాపూర్ |
| 178 | 102933891 | ఐలే లోకేష్ | నర్సాపూర్ |
| 179 | 103014738 | కరంకంటి అనిల్‌కుమార్ | నర్సాపూర్ |
| 180 | 101832616 | సయ్యద్ ముదాసర్ అహ్మద్ | నర్సాపూర్ |
| 181 | 102858151 | పోతుల మహేష్ | నర్సాపూర్ |
| 182 | 102852125 | చిలువేరు రాజు | నర్సాపూర్ |
| 183 | 103016841 | చేర్యాల స్వామి | నర్సాపూర్ |
| 184 | 102845763 | కొంక బుగ్గరాజు | నర్సాపూర్ |
| 185 | 104808470 | కండ్లకొయ్య రవీందర్ | నర్సాపూర్ |
| 186 | 102472808 | రెడ్డి లోకేందర్ రెడ్డి | నర్సాపూర్ |
| 187 | 107805411 | కొండా వెంకటేశ్వరరావు | రంగారెడ్డి |
| 188 | 101302842 | బుద్వాని సలీం | రంగా రెడ్డి |
| 189 | 102868086 | ఎం భాను ప్రకేష్ | రంగా రెడ్డి |
| 190 | 102801314 | సతీష్ యర్రవరపు యర్రా | రంగ రెడ్డి |
| 191 | 102005560 | వెంకట్ రావు కల్వకుంట్ల | రంగారెడ్డి |
| 192 | 103007164 | సతేరం రాము | రంగా రెడ్డి |
| 193 | 104267257 | విస్లావత్ రవీందర్ | రంగా రెడ్డి |
| 194 | 102842037 | కోట వెంకట్ | రంగారెడ్డి |
| 195 | 105195890 | కొంగ సతీష్ | మంచిర్యాల్ |
| 196 | 106905765 | పెద్దపల్లి శ్రీరామ్ | మంచిర్యాల |
| 197 | 106764167 | బత్తుల శ్రీకాంత్ | మంచిర్యాల |
| 198 | 103006583 | తాళ్లపెల్లి పవన్ కుమార్ | కరీంనగర్ |
| 199 | 104847417 | గుంట రవి | కరీంనగర్ |
| 200 | 103488085 | రెబ్బస వినోద్ | కరీంనగర్ |
| 201 | 105598283 | చెట్టుపల్లి శరణ్య | కరీంనగర్ |
| 202 | 104813158 | అదే రాజేష్ | కరీంనగర్ |
| 203 | 103013413 | మహ్మద్ ఇబ్రహీం ఖలీల్ | కరీంనగర్ |
| 204 | 105089371 | సయ్యద్ ఎం ఉద్దీన్ | కరీంనగర్ |
| 205 | 104255094 | ఎటిక్యాల మోహన్ | కరీంనగర్ |
| 206 | 104151734 | ఆకుల ఉదయ్ కుమార్ | ఖమ్మం |
| 207 | 105144593 | బడిమి వేదప్రకాష్ | జడ్చర్ల |
| 208 | 106501760 | గంగాపురి భువి సంజీవిన్ | జడ్చెర్ల |
| 209 | 107757248 | మొహమ్మద్ సుభాన్ | జడ్చెర్ల |
| 210 | 106811559 | మడికి ఉమాదేవి | జడ్చర్ల |
| 211 | 104233359 | పసుపుల నవీన్ కుమార్ | జడ్చర్ల |
| 212 | 107653232 | ఎ శేఖర్ | జడ్చర్ల |
| 213 | 107142961 | షాహెదా | జడ్చర్ల |
| 214 | 102843026 | కాకోజు శ్రీకాంత్ చారి | జడ్చర్ల |
| 215 | 107465941 | కమేరి ఆశన్న | ఆదిలాబాద్ |
| 216 | 107139140 | మోర నవీన్ కుమార్ | ఆదిలాబాద్ |
| 217 | 103324264 | ప్రవీణ్ కుమార్ కొండి | కరీంనగర్ |
| 218 | 102932623 | మీర్జా జమీల్ బేగ్ | కరీంనగర్ |
| 219 | 102821533 | చాటకొళ్ల అశోక్ | కరీంనగర్ |
| 220 | 106139560 | ఆనంద్ ఝువార్ | కరీంనగర్ |
| 221 | 102841865 | మొహమ్మద్ యాసీన్ అర్ఫత్ | కరీంనగర్ |
| 222 | 103819292 | అబ్దుల్ మెహరాజ్ | కరీంనగర్ |
| 223 | 104960250 | బుర్రా శ్రీకాంత్ | కరీంనగర్ |
| 224 | 103330989 | నలే సతీష్ | కరీంనగర్ |
| 225 | 106964213 | కాసిపేట మణిరాజ్ | కరీంనగర్ |
| 226 | 105411433 | నగునూరి సంపత్ | కరీంనగర్ |
| 227 | 104298714 | సయ్యద్ వాసిఉల్లా | కరీంనగర్ |
| 228 | 105291934 | బోదాసు వెన్నెల | కరీంనగర్ |
| 229 | 106495886 | కల్వల వెంకటేష్ | కరీంనగర్ |
| 230 | 103184516 | గంగాధరి నవీన్ | కరీంనగర్ |
| 231 | 106701520 | సందవేణి మౌనిక | కరీంనగర్ |
| 232 | 103373260 | రేష్మా బేగం | కరీంనగర్ |
| 233 | 103569686 | మహ్మద్ అసదుద్దీన్ | కరీంనగర్ |
| 234 | 104280322 | ఎదునూరి రాజశేఖర్ | కరీంనగర్ |
| 235 | 103333305 | బొడ్డు కుమార్ | భూపాలపల్లి |
| 236 | 107756270 | మార్తా పోషాలు | భూపాలపల్లి |
| 237 | 106652079 | కేతం బక్కయ్య | భూపాలపల్లి |
| 238 | 106535757 | రామినేని అశోక్ | భూపాలపల్లి |
| 239 | 107805081 | కొండపర్తి ఇస్తారి | భూపాలపల్లి |
| 240 | 107700411 | రాజు దూలం | భూపాలపల్లి |
| 241 | 107805781 | మేదరి శ్రీనివాస్ | భూపాలపల్లి |
| 242 | 106474182 | బర్ల భిక్షపతి | భూపాలపల్లి |
| 243 | 106702919 | కొడగాని అనిల్ కుమార్ | భూపాలపల్లి |
| 244 | 102900166 | మేకల శ్రావణ్ | భూపాలపల్లి |
| 245 | 106304982 | కొమరాజు తిరుపతి | భూపాలపల్లి |
| 246 | 102761140 | కోడారి కుమారస్వామి | భూపాలపల్లి |
| 247 | 105418638 | అక్కల కథేరసాల | భూపాలపల్లి |
| 248 | 105391017 | రచన బతికే | భూపాలపల్లి |
| 249 | 105215861 | కుర్రె స్వాతి | భూపాలపల్లి |
| 250 | 102896909 | పూలవేని శ్రీనివాస్ | భూపాలపల్లి |
| 251 | 102794074 | దరూరి సతీష్ | భూపాలపల్లి |
| 252 | 107809327 | గుంజి కళ్యాణి | భూపాలపల్లి |
| 253 | 105197462 | కన్నెవేని సురేష్ | భూపాలపల్లి |
| 254 | 103572048 | బురా రూపేష్ కుమార్ | భూపాలపల్లి |
| 255 | 106129148 | కట్కూరి గోపాల్ రెడ్డి | భూపాలపల్లి |
| 256 | 106652406 | బొజ్జం మహేందర్ | భూపాలపల్లి |
| 257 | 102761101 | బానోతు రాజశేఖర్ | భూపాలపల్లి |
| 258 | 103316976 | అనుసునూరి రాజవీరు | భూపాలపల్లి |
| 259 | 102828345 | సంజయ్ కుమార్ ములుకల | భూపాలపల్లి |
| 260 | 107456690 | బొంత పుష్పలత | భూపాలపల్లి |
| 261 | 102817191 | బైరి కొమురయ్య | భూపాలపల్లి |
| 262 | 104583397 | ఐత తిరుపతి | భూపాలపల్లి |
| 263 | 105409532 | కేతావత్ దస్రు | భూపాలపల్లి |
| 264 | 102816301 | బూర పద్మ | భూపాలపల్లి |
| 265 | 104026009 | ముష్కే సురేష్ | భూపాలపల్లి |
| 266 | 104406307 | మహమ్మద్ రాజమహమ్మద్ | భూపాలపల్లి |
| 267 | 105501809 | మామిడివెంకటేష్ | భూపాలపల్లి |
| 268 | 103488174 | బానోత్ మానస | ఖమ్మం |
| 269 | 104605160 | కరిష్మా మొహమ్మద్ | ఖమ్మం |
| 270 | 107821129 | పాముల సతీష్ | ఖమ్మం |
| 271 | 105952065 | అనుగోజు వెంకటేశ్వర్లు | ఖమ్మం |
| 272 | 104314784 | భూక్య ఉమా | ఖమ్మం |
| 273 | 106815495 | బట్కా కిష్టయ్య | మేడ్చల్-మల్కాజిగిరి |
| 274 | 106153856 | పడిగం మానస | మేడ్చల్-మల్కాజిగిరి |
| 275 | 107306971 | గటికే యాదగిరి | మేడ్చల్-మల్కాజిగిరి |
| 276 | 107359073 | బంగారు సుమన్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 277 | 105287229 | ధనవత్ రాజేశ్వరి | మేడ్చల్-మల్కాజిగిరి |
| 278 | 104524306 | కె రేణుక | మేడ్చల్-మల్కాజిగిరి |
| 279 | 105233578 | అడ్లుమిల్లిసునీల్ కుమార్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 280 | 106605090 | అల్వాలా సారిక | మేడ్చల్-మల్కాజిగిరి |
| 281 | 104141723 | షేక్ ఫయాజ్ | సంగారెడ్డి |
| 282 | 105138988 | నాగ యాదగిరి | సంగారెడ్డి |
| 283 | 107375567 | మహ్మద్ జాఫర్ అలీ | సంగారెడ్డి |
| 284 | 104311945 | పత్రి పుణ్యదాసు | సంగారెడ్డి |
| 285 | 106722761 | ఎర్రోళ్ల ప్రవీణ్ కుమార్ | సంగారెడ్డి |
| 286 | 105842181 | పండిత్ జి శర్మ | సంగారెడ్డి |
| 287 | 106403754 | చిలకమర్రి శేఖర్ | సంగారెడ్డి |
| 288 | 107808611 | పవార్ తులసీరాం | సంగారెడ్డి |
| 289 | 106141270 | పోతురాజు విజయ్ కుమార్ | సంగారెడ్డి |
| 290 | 106568280 | దొబ్బల బండయ్య | సంగారెడ్డి |
| 291 | 107365117 | మున్నూరు నరేష్ | సంగారెడ్డి |
| 292 | 106996746 | బైంలా అలాన్ | సంగారెడ్డి |
| 293 | 106245574 | బానోత్ సంజు | సంగారెడ్డి |
| 294 | 106120334 | ప్యాట శివ గౌడ్ | సంగారెడ్డి |
| 295 | 103336418 | చౌహాన్ రాంప్రసాద్ | సంగారెడ్డి |
| 296 | 104491224 | వి సురేష్ | సంగారెడ్డి |
| 297 | 106026644 | నేనావత్ రవి | సంగారెడ్డి |
| 298 | 105528397 | చిన్నా స్రవంతి | సంగారెడ్డి |
| 299 | 106446295 | నేతెట్ల మల్లేశం | సంగారెడ్డి |
| 300 | 105354551 | కావంపల్లి రాజశేఖర్ గో | సంగారెడ్డి |
| 301 | 107021130 | మేళ్ల విట్టల్ | సంగారెడ్డి |
| 302 | 106981216 | షేక్ నాగుల్ మీరా | ఖమ్మం |
| 303 | 103331362 | తాళ్లూరి వెంకటేష్ | ఖమ్మం |
| 304 | 107504457 | అద్దంకి గురవయ్య | సత్తుపల్లి |
| 305 | 104162315 | షేక్ యాకుబ్బ | సత్తుపల్లి |
| 306 | 104163083 | దండు రవివర్మ | సత్తుపల్లి |
| 307 | 105431830 | షేక్ అఫ్రీద్ | సత్తుపల్లి |
| 308 | 105758978 | గుర్రం శ్రీరామకృష్ణ | సత్తుపల్లి |
| 309 | 104267213 | పర్స ఎం రావు | సత్తుపల్లి |
| 310 | 107809460 | షేక్ అఫ్జల్ మియా | సత్తుపల్లి |
| 311 | 107658283 | దుర్గం శ్రీకాంత్ | మంచిర్యాల |
| 312 | 107498935 | నయీమా సుల్తానా | మంచిర్యాల |
| 313 | 104199638 | మహేష్ దబ్బెట | మంచిర్యాల |
| 314 | 104655068 | ల్లూరి మధుకర్ | మంచిర్యాల |
| 315 | 106148015 | నీరడి రాజేంద్ర ప్రసాద్ | పొంగ్రా |
| 316 | 107682217 | గౌరిగారి లక్ష్మణ్ | పొంగ్రా |
| 317 | 107377539 | బొట్ల లక్ష్మి | పొంగ్రా |
| 318 | 106416680 | అవుసుల శ్రీనివాస్ | పొంగ్రా |
| 319 | 104767605 | కత్రోత్ పూల్ సింగ్ | పొంగ్రా |
| 320 | 104848010 | అరియాల రాష్ట్ర బాయి | పొంగ్రా |
| 321 | 107762680 | బొందుగుల చంద్రకాంత్ | పొంగ్రా |
| 322 | 104615098 | మంగళి వినోద్‌కుమార్ | పొంగ్రా |
| 323 | 106424055 | దొడ్డా వెంకటేశ్వర్లు | వరంగల్ |
| 324 | 107405568 | ఎల్లొండ కార్తీక్ | వరంగల్ |
| 325 | 106127881 | శంకరభక్తుల సతీష్ | వరంగల్ |
| 326 | 104575450 | బుషబోయిన అరుణ | వరంగల్ |
| 327 | 105486827 | గట్టి మధు | వరంగల్ |
| 328 | 105764410 | వడకల అనిల్ | వరంగల్ |
| 329 | 104581828 | రియాజ్ మహ్మద్ | వరంగల్ |
| 330 | 104715308 | గడ్డం రమేష్ | వరంగల్ |
| 331 | 107776069 | వెనిగెళ్ల వంశీ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 332 | 106874833 | ఆరుట్ల ప్రభు | మేడ్చల్-మల్కాజిగిరి |
| 333 | 107086099 | పోతు అంజిత్ కుమార్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 334 | 107478640 | శ్రీ రాజా దేవ్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 335 | 106667880 | మంతే మహిపాల్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 336 | 106587926 | బొల్లం రాజశేఖర్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 337 | 106410734 | గోల రమేష్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 338 | 106746277 | మధ్య బోయిన సందీప్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 339 | 106961128 | బుకా శివ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 340 | 107416729 | కోడూరి వీరేంద్ర | మేడ్చల్-మల్కాజిగిరి |
| 341 | 107127554 | అముత ముత్తువేల్ | కుంభకోణం |
| 342 | 107071188 | ప్రకాష్ కుమార్ | కుంభకోణం |

ఈ ప్రచురణ ద్వారా, సంబంధిత రుణగ్రహీతలు/ప్రతిజ్ఞదారులకు తుది నోటీసు ఇవ్వబడింది మరియు అన్ని వడ్డీ మరియు ఛార్జీలతో తిరిగి చెల్లించబడిన సౌకర్యాన్ని పూర్తిగా చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, షెడ్యూల్ చేయబడిన వేలం తేదీకి ముందు వెంటనే లేదా ఎలాగైనా ఆభరణాలు వేలం వేయబడతాయి. షెడ్యూల్ చేయబడిన వేలం తేదీలో అత్యధిక బిడ్డర్‌కు వేలం వేయని వస్తువులను తదుపరి నోటీసు లేకుండా మరే ఇతర రోజు(లు) వేలం వేయాలి. వేలంలో పాల్గొనడం మరియు బిడ్‌లను అంగీకరించడం DCB బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది.

దయచేసి గమనించండి, వేలం **"ఎక్కడ ఉందో అలాగే ఉంది"**, **"ఏదో ఉంది ఉన్నట్లుగానే ఉంది"**, **"ఏది ఉందో దాని ఆధారంగా"** మరియు **"నో రికోర్స్ ప్రాతిపదికన"** ఉంటుంది మరియు ఆభరణాలు లేదా దాని వేలానికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్‌లు, వివాదాలు, అభ్యంతరాలకు DCB బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు మరియు బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనడానికి వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం బిడ్డర్లు దయచేసి https://egold.auctiontiger.net ని సందర్శించవచ్చు.

స్థలం : తెలంగాణ
తేది : 14-06-2025

సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
DCB బ్యాంక్ లిమిటెడ్

## ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తో ముఖాముఖి

కోదాడ జూన్ 13 (సాక్ష్యం)

కోదాడ శ్రీనగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో శుక్రవారం యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడుతూ





విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని ,తల్లి దండ్రులను ,విద్య బోధించిన గురువులను గౌరవించాలని అన్నారు.విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు అడగగా సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడం సంతోషాన్ని కలిగించింది అని వారికి శుభాశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు శ్రీనివాస రావు,సింధు పాల్గొన్నారు. అనంతరం యస్ యస్ రావు ను శాలువాతో సన్మానించారు.

## చేర్యాల నుంచి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర

### ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని పాదయాత్ర చేపట్టిన చేర్యాల పట్టణానికి చెందిన భూమిగారి రాజేందర్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జూన్ 13

చేర్యాల పట్టణం నుంచి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర చేపట్టారు పల్లా రాజేశ్వర్ రెడ్డి అభిమానులు, అనుచరులు. ఇటీవల ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం లో గాయపడి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో



చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలన్న కోరికతో శుక్రవారం రోజున ఈ పాదయాత్ర ప్రారంభించారు.వైద్యుల పర్యవేక్షణలో ఉన్న ఎమ్మెల్యే గారి ఆరోగ్యం త్వరగా మెరుగవ్వాలని వారు లక్ష్మి నర్సింహా స్వామి వారికి రేపు మొక్కులు చెల్లించనున్నారు పాదయాత్ర చేసేవారిలో చేర్యాల పట్టణానికి చెందిన మూడో వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుభూమిగారి రాజేందర్, వారితో పాటు భూమిగారి విజయ్, పుట్ట యశ్వంత్, కల్లాటి విశ్వతేజ ఉన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య చేర్యాల మండల అధ్యక్షులు అనంతల మల్లేశం దూల్మిట్ట మండల నాచగొని వెంకటేష్ ఎర్రోళ్ల రామచంద్రం పూర్మ వెంకటరెడ్డి.మంచాల కొండయ్య. యూత్ మండల అధ్యక్షులు రాజేష్. కొమురవెల్లి మండల యూత్ అధ్యక్షులు ఎరుపుల మహేష్. కర్రోల ఎల్లిషా భూమిగారి దామోదర్ .రామగళ్ళ నాగరాజు భూమి గారి శ్రీరామ్.పాకాల అనిల్ .కర్రోల్లయాదయ్య. సుంచు నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చాహాత్ బాజ్ పేయి

వరంగల్ జూన్ 13 (సాక్ష్యం న్యూస్ ) :

బల్దియా నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పయ్ శుక్రవారం



ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడం తో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం,భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగం లో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీ పి ఎస్ అనుసంధానం , తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు.అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారం తో నగర అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.అనంతరం బల్దియా లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ పి ఆర్ ఓ ఆయుబ్ అలీ డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఈ ఈ లు డి ఈ లు, ఆర్ ఓ లు ఆర్ ఐ లు తదితరులు ఉన్నారు

## ఆలయ భూములను పరిశీలించిన పురావస్తు శాఖ

### ఆలయ పునఃనిర్మాణానికి చర్యలు

### పురావస్తుశాఖ అధికారి ఏడీ మల్లునాయక్

ఖానాపురం జూన్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రికూట



త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురయ్యాయని , ఆలయ భూములను పరిరక్షించాల్సిన ఇటీవల జిల్లా అధికారులకు ఇటీవల గ్రామస్థులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం పురావస్తుశాఖ అధికారి ఏడీ మల్లునాయక్ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ భూములను పరిశీలించారు. సుమారు 89 ఏకరాల భూమి అక్రమణకు గురైనట్లు గ్రామస్థులు పురావస్తుశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. త్రికూట త్రిలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం ,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ఆలయ భూమి మొత్తంలో కనీసం ప్రధాన ఆలయం ,ఉప ఆలయాలకు చుట్టూ ఉన్న భూమికి హద్దులు ఏర్పాటు చేసి ఆలయానికి అప్పగించాలని అధికారులను గ్రామస్థులు కోరారు. సుమారు1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు



శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగి ఉంది. ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయాలు ఉన్నాయి. పురాతన ఆలయమైన త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి పురావస్తుశాఖ దృష్టి సారించాలని గ్రామస్థులు ఈసందర్భంగా కోరారు.పురావస్తు శాఖ అధికారి ఏడి మల్లు నాయక్ మాట్లాడుతూ పురాతన ఆలయం అభివృద్ధి ,ఆలయపునఃనిర్మాణానికి ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆలయ భూములకు సంబంధించి మాశాఖ పరిధిలో లేదని , ఆలయ భూమి వివరాలు రెవిన్యూ అధికారులు సర్వే జరిపి నిర్ధారిస్తారన్నారు. ఈకార్యక్రమంలో స్థానికులు బానోత్ బాలక్రిష్ణ , గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న ,తెజావత్ లాలు, తెజావత్ దామోదర్ , పిల్లలమర్రి ఈర్య ,భూక్యలాలు ,గుగులోత్ రమేష్ ,జి.కిషన్ ,జి.రెడ్యా ,మంగ్యా ,అలువాల కిరణ్ ,కదిరె ఏల్లగౌడ్ ,తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో ప్లాట్ల జాగలు కోల్పోతున్న బాధితులకు గజానికి 20000వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్, జూన్ 13:

జాతీయ రహదారి జనగామ నుండి బాధితుల విషయంలో ప్రభుత్వాలు అధికారులు మానవీయకోణంలో ఆలోచించాలని అన్నారు. జనగామ వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు... ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్



దుద్దెల వరకు నిర్మిస్తున్న 365 బి నిర్మాణంలో ప్లాట్ల జాగలు కోల్పోతున్న బాధిత ప్లాటు యజమానులకు గజానికొక్కంటికీ 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి నిర్వాసితులను ఆదుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల పేరుతో జాతీయ రహదారుల నిర్మాణం చేపడుతున్న సందర్భంగా రహదారి పైన భవిష్యత్తులో ప్రయాణించే ప్రజలు సుఖప్రదమైన క్షేమమైన రాకపోకలు సాగిస్తారు కావచ్చు కానీ వాటి నిర్మాణం కోసం త్యాగం చేసి జాగను కోల్పోతున్న పట్టణంలో చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలోపట 10 వేల నుంచి 15 వేల పైననే ప్రయివేటు ధర పలుకుతుంది అన్నారు. ఘట్కేసర్ నుండి వరంగల్ వరకు ఉన్న జాతీయ రహదారి 163బి రోడ్డుకు 2017 -2018 సంవత్సరంలో జనగామ జిల్లా పరిధిలోని రఘునాథ్ పల్లి కోమల్ల గ్రామాల వ్యవసాయ భూములు ప్లాట్లు కోల్పోయిన వారికి 14 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు ఇచ్చిన సందర్భం ఉంది. జనగామ జిల్లాలోని మొదటి మున్సిపాలిటీ కాబట్టి ఇక్కడ ఫ్లాట్లు కోల్పోతున్న బాధిత యజమానులకు న్యాయంగా గజానికి ఒక్కంటికి 20 హెచ్ బాధిత ప్లాట్ ఓనర్ల కమిటీ అధ్యక్షులు బూడిది గోపి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ కోశాధికారి గూడెల్లి కృష్ణారెడ్డి గౌరవ సలహాదారు కర్రే కృష్ణ బాధిత ప్లాట్ ఓనర్లు నల్ల యాదగిరి గంగుల భూపాల్ రెడ్డి గుండు రాజశేఖర్ వేలంగిని పి అండాలు జ్యోతి చక్రపాణి చిదంబరం. అనసూర్య ధరావత్ సుధాకర్ తాటి లక్ష్మి ఏనుగుల వీరయ్య దూస రాజు వై స్వరూప మెతుకు చంద్రారెడ్డి బి రమేష్ బి శ్రీలత పి సుధాకర్ సంతోష్ కుమార్ శ్రీనివాస్ శ్రవణ్ కుమార్ కొంతం కవిత తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చాహాత్ బాజ్ పేయి

### కమీషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది

వరంగల్ ప్రతినిధి 13 జూన్ (సాక్ష్యం న్యూస్ ):



బల్దియా నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడం తో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం,భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగం లో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీ పి ఎస్ అనుసంధానం , తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారం తో నగర అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియా లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ పి ఆర్ ఓ ఆయుబ్ అలీ డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఈ ఈ లు డి ఈ లు, ఆర్ ఓ లు ఆర్ ఐ లు తదితరులు ఉన్నారు

## పజా పాలనలో పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జూన్ 13

చాగల్లు గ్రామంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి గారి



ఆధ్వర్యంలో భాస్కుల కర్ణ ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజ లో పాల్గొన్న. ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాదిరెడ్డి రాఘవరెడ్డి ఐలపాక శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సోషల్ సమ్మయ్య మరియు మాజీ వార్డ్ మెంబర్లు బి. విక్రమ్ బి. నాగరాజ్ బి. కుమార్ బి.బిక్షపతి యాకాంత యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 20 ఏళ్ళుగా రక్తదానం పై నేను సైతం అంటూ " స్విమ్మర్ రాజు "

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) ఎంతోమంది మహానుభావుల చేతుల మీదుగా అవార్డులు ,ప్రశంసాపత్రాలు అందుకున్నాడు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). ఈసందర్భంగా స్విమ్మర్







రాజు మాట్లాడుతూ 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. 28/08/2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో " రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ" నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందన్నారు. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది.



2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసరం లో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. ఈ జూన్ 14, వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తయిన యువతి , యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరుచున్నాను. ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్నవారు, స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునేవారు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). 9490115105 సెల్ ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని వివరించారు. గత 20 సంవత్సరాలుగా రక్తదానంపై కృషి చేస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) "నేషనల్ రక్తదాన్ అవార్డు" అందించిన హర్యానా మాజీ సీ.ఎం మనోహర్ లాల్ ఖట్టర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)ను అభినందించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి. కన్నె రాజు (స్విమ్మర్ రాజు) హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందించిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ . అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

**అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి**
**వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక**

విజయవాడ,జూన్13(సాక్ష్యం): తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా



చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు.రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

## కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

**బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం**
**మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక**

న్యూఢిల్లీ,జూన్13(సాక్ష్యం): అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కింది కోర్టులో బెయిల్ కోసం కొమ్మినేని దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడ ఆయన బెయిల్ పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే మరోసారి అమరావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి సుప్రీం ధర్మాసనం సూచించింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నామని పేర్కొంది. విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం స్పష్టం చేసింది. కొమ్మినేని నిర్వహించిన లైవ్ డిబేట్‌లో అమరావతి దేవతల రాజధాని కాదు... వేశ్యల రాజధాని అని కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొమ్మినేని ఆయనను వారించకుండా చర్చను కొనసాగించారు. దీనిపై రాజధాని ప్రాంతం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకాయి. మహిళలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తున్నా.. ఆ ఇద్దరు గానీ, సాక్షి యాజమాన్యం గానీ కనీసం క్షమాపణలు చెప్పలేదు. ఈ క్రమంలో రాజధాని ప్రాంత దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. కృష్ణంరాజు, కొమ్మినేని, సాక్షి యాజమాన్యంపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు- పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోమవారం ఉదయం తుళ్లూరు పోలీసులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీకి వెళ్లి కొమ్మినేని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం మంగళగిరి కోర్టులో కొమ్మినేని హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో మరో జర్నలిస్ట్ కృష్ణంరాజుకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

## కొమ్మినేనికి బెయిల్..చంద్రబాబుకు చెంపపెట్టు

**మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు**
**వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు**

అమరావతి,జూన్13(సాక్ష్యం): నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న..ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్‌ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

**నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని**

**దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు**

**అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని**

**మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్టణం,జూన్13(సాక్ష్యం): చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపించుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్



కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నార్లో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమిషన్లకు పాల్పడ్డాడు.
గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం.
కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు-కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు-న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు-.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్. రెండుసార్లు జగన్‌ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్.. వీటన్నింటినీ అధిగమించి గత టీ-డీపీ ప్రభుత్వంలో పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. గతంలో బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67శాతం మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం. ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారులపై అభియోగాలు మోపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మసులా బీచ్ ఫెస్టివల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# యోగ సాధనతో శారీరకంగా మరింత శక్తివంతం

**పరిశ్రమల్లో "వర్క్ బిఫోర్ యోగ" అమలు చేయండి**

**యోగ సాధన ప్రయోజనాలను అందరికీ తెలియజేద్దాం**

**మహిళా పారిశ్రామికవేత్తల యోగ సాధన అభినందనీయం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,జూన్13(సాక్ష్యం): పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తి లభిస్తుందని పరిశ్రమలలో పనికి ముందు కొంత సమయం యోగాసనాలకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పరిశ్రమికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మిశ యోగాసనాలలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి మరింత శక్తి చేకూరుతుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా గత 24 రోజులుగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజు కనీస సమయాన్ని యోగ సాధనకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు చర్యలు తీసుకుని, యోగాను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా కార్మికులు ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు.మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కార్మిక సోదరసోదరీమణులు కృషిచేయాలన్నారు. ప్రతిఒక్కరూ దిన చర్యలలో యోగా సాధన భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శరీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో తేలిందని యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు.
భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు. నిత్యం శారీరక శ్రమతో







సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని, ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె. కనకదుర్గా, ఫెడరేషన్ అఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మురళికృష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కో-ఆర్డినేటర్ రాజామణి, జెఆర్‌డి టాటా అసోసియేషన్ చైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జిఎం బి. సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.

# కూటమి కుట్రలను గుర్తు పెట్టుకుంటాం

గుంటూరు,జూన్13(సాక్ష్యం): తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ప్రశంసించారు. శుక్రవారంగుంటూరులో జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సు నిర్వహించారు. ఇందులో అంబటి రాంబాబు, పోతిన మహేష్, మాజీ ఎంపీ మాదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు- జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు- ఏడు నియోజకవర్గాల నుంచి న్యాయవాదులు భారీ స్థాయిలో తరలివచ్చారు. దీనిలోభాగంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ' కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో



బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నాము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలని పేర్కొన్నారు.రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటు-ంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేశారు. చాలామంది కార్యకర్తలు ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. లీగల్ సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటు-ంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

## గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు సహకరించాలి

– వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం



**వనపర్తి ప్రతినిధి, సాక్ష్యం జూన్ 13** గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు పెద్ద మనసుతో సహకరించాలని వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం కోరారు. శుక్రవారం ఘనపూర్ మండలంలోని రైతు వేదికలో ఇరిగేషన్ అధికారి, సర్వేయర్ తో కలిసి గణపసముద్రం రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపసముద్రం రిజర్వాయర్ పూర్తి నిర్మాణానికి 603.46 ఎకరాల భూమి అవసరం ఉన్నదని ఇందులో 388 ఎకరాలు గణపసముద్రం చెరువు లోపల శిఖం పట్టాలు ఉన్నట్లు తెలిపారు. శిఖం పట్టాలు కలిగిన వారు చెరువులో నీరు లేనప్పుడు మాత్రమే ఒక పంట వేసుకోడానికి అవకాశం ఉంటుంది. మొత్తం 603.46 ఎకరాల్లో 991 మంది రైతులు ఉండగా ఇప్పటికే 251 మంది రైతులు భూమి ఇచ్చేందుకు అంగీకారం తెలిపి అవార్డులు తీసుకోవడం జరిగింది. మిగిలిన 740 మంది రైతులు సైతం అంగీకరిస్తే గణపసముద్రం రిజర్వాయర్ పూర్తి అవుతుందని తద్వారా 5200 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చన్నారు. ఘనపూర్ మండలం తో పాటు నిజాలపూర్, ముసాపేట, ముహమ్మద్ ఖాన్ పల్లి గ్రామాల రైతులకు సాగునీరు అందుతుంది. భూమి కోల్పోతున్న రైతులకు అక్కడి మార్కెట్ విలువ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు 11 నుంచి 12 లక్షల రూపాయల పరిహారం అందుతుందని వెల్లడించారు. కొంత మంది రైతులు కొంత భూమి కోల్పోతున్నప్పటికీ అనేక మంది రైతులకు సాగు నీరు ఇచ్చి సహాయ పడ్డ వారుగా నిలిచిపోతారనీ రైతులకు విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వడంతో జరుగుతుందన్నారు. గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. ఇరిగేషన్ డి. ఈ నరేందర్ రెడ్డి, సర్వేయర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి, గుండుమాల్ మండలాల్లో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

– గుండుమాల్ ఇంటిగ్రెటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిది సాక్ష్యం జూన్ 13** గుండుమాల్ మండలం కేంద్రం లో నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కోస్గి మండలం లో శుక్రవారం సుడిగాలి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గుండు మాల్ మండల కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని బేస్ మెంట్ లెవెల్ పరిశీలించారు. అలాగే బొగరం గ్రామ పంచాయతీ లో పాఠశాలలో పనులను పర్యవేక్షించడం జరిగింది. బొగరం నుండి అంలికుంట్ల రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. కడంపల్లి నుండి హనుమాన్ పల్లి గ్రామ లకు కలుపుతూ బ్రిడ్జ్ నిర్మాణం పనులను పరిశీలించి అక్టోబర్ వరకు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తమాన్ని అధికారులు కలెక్టర్ గారికి తెలిపారు. తోగపూర్ గ్రామం నుండి పందిరి హనుమాన్ గ్రామ పంచాయతీ వరకు 4 కిలోమీటర్ రోడ్డు నిర్మాణ పనులను ఆగస్టు మొదటి వారం వరకు పూర్తి చేయాలని సూచించారు. కోస్గి మండలం సర్జఖాన్ పేట్ లో జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల పనులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. ఉదయం బ్రేక్ ఫస్ట్ ఇచ్చారా లేదా అనే విషయాన్ని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను ఇవ్వాలని అలాగే పాఠ్యపుస్తకాలను మరియు నోటు పుస్తకాలను అందించాలని ఆదేశించారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఇప్పుడున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోతిరెడ్డి పల్లి నుండి గుండాల్ వయా సర్జఖాన్ పేట్ రోడ్లను పరిశీలించారి. పోతిరెడ్డిపల్లి నుంచి జిన్నారం రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరిత్తగతినా కొడంగల్ నియోజకవర్గం లో పంచాయతీరాజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంబడి సంబంధిత అధికారులు కోస్గి ఎంపీడీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ జిల్లా మొదటి మహాసభను జయప్రదం చేయండి



**దేవరకద్ర సాక్ష్యం జూన్ 13** మండల కేంద్రంలో ఈనెల 15న మార్కెట్ యార్డ్ లో జరిగే టి యు సి ఐ మహాసభను జయప్రదం చేయాలని సాంబశివుడు సిహెచ్ రామచందర్ శుక్రవారం సమావేశంలో కోరారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ టి యు సి ఐ రాష్ట్ర సహకార దర్శి సి వెంకటేశు పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధానంగా ఈ దేశంలో 47 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారు. వీరికి కూట గడవని స్థితిలో కనీస వేదం చట్టాల్ని అమలు చేయడం లేదు ప్రధానంగా ఈరోజు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26వేల వేతనం ఉంటే గాని జీవించే పరిస్థితులు ఉన్నాయి కావున కేంద్ర ప్రభుత్వం ఈ కనీస వేతన చట్టాలను అమలు చేయకుండా ఉన్న 44 కార్మిక లేబర్ చట్టాలను పూర్తిగా రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగింది దీనివల్ల పనిగంటలు పెరగడం 73 శాఖలకు సంబంధించిన వేతనాలు పెంచకపోవడం ఈఎస్ఐ పిఫ్ సక్రమంగా అమలు చేయకుండా భద్రత కల్పించకుండా సోషల్ సెక్యూరిటీ అమలు చేయకుండా సంఘాల నిర్మాణాన్ని రద్దు చేస్తూ వచ్చిన ఈ కోడ్లకు వ్యతిరేకంగా ఈ యొక్క మహాసభను జరుపుకోవడం ఉన్నది కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## హామీల అమలును ప్రజలకు వివరించండి

పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, సాక్ష్యం జూన్ 13** ఏడాది పాలనలో సాధించిన విజయాలపై ప్రజల్లోకి చేరవేయాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబుసూచించారు. ఈనెల 23 నుంచి పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరించాలని సీఎం చంద్రబాబు శానిర్దేశంచేశారు. మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడా పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీ-లు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం చేయాలి. ఇప్పటి వరకు 2 కోట్ల మంది యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్కే బీచ్ నుంచి భోగాపూరం వరకు అతిపెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నాం'అని సీఎం తెలిపారు. ఈ నెల 16న సీఎం విశాఖకు వెళ్లనున్నారు. అక్కడ యోగాంధ్ర నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

## కొమ్మినేని వ్యవహారంతో ఎల్లో కుట్రలు బట్టబయలు

– మాజీమంత్రి, వైకాపా నేత కారుమూరి నాగేశ్వర రావు

**ఏలూరు, సాక్ష్యం జూన్ 13** అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి కూటమి నేతలు కృషి చేస్తున్నారని మాజీమంత్రి, వైకాపా నేత కారుమూరి నాగేశ్వర రావు అన్నారు. విశ్లేషకుడి వ్యాఖ్యలతో యాంకర్గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసిందన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లిం. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావని ట్వీట్లో పేర్కొన్నారు. తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలనునుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాంచి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోందని మండిపడ్డారు.

## భూముల ప్రయోజనం కోసమే భూభారతి చట్టం



**రెంజల్, సాక్ష్యం జూన్ 13** రెంజల్ మండల కేంద్రం లో గల రైతు వేదికలో ప్రతిష్టాత్మకంగా రైతుల భూముల ప్రయోజనం కోసం భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. గతంలో భూములు ఉండి పాస్ పుస్తకంలో నమోదు కానివి అలాగే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసిన పాసుబుక్కులో ఎక్కించుకోలేని వారికి సాదా బైనామాలతో కొన్నవారికి రైతులు భూముల విషయాలలో ఇబ్బంది పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టమే ఈ భూభారతి ప్రతి ఒక రైతు మీ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని మీ సమస్యను పరిష్కరించుకోవాలని రెంజల్ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల ను తహసిల్దార్ కు విన్నవించి దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ రవి కుమార్, సిబ్బంది, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## కూటమి సర్కార్కు చెంపపెట్టు: భూమన

**తిరుపతి, సాక్ష్యం జూన్ 13** కూటమి ప్రభుత్వం ప్లాన్ ప్రకారం సాక్షి మీడియాపై దాడులు చేయించారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు.. ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టిందని పేర్కొన్నారు. సాక్షి ఆఫీసులపై దాడి చేసిన గూండాలను అరెస్ట్ చేయాలని భూమన కరణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ధర్పల్లి గ్రో మోర్ నూతన బ్రాంచ్ ప్రారంభం





**ధర్పల్లి, సాక్ష్యం జూన్ 13** మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో నూతనంగా గ్రో మోర్ బ్రాంచ్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ ప్రారంభించారు. .ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ ధర్పల్లి లో గ్రోమోర్ ప్రారంభించడం అభినందనీయం అని, రైతులు గ్రోమోర్ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. గ్రోమోర్ జోనల్ హెడ్ వినుకొండ మురళీకృష్ణం రాజ్ మాట్లాడుతూ.. గ్రోమోర్ న బ్రాంచ్ లో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. శాస్త్రవేత్తలతో రైతులకు భూసార పరీక్షలు ఉచితంగా చేయబడతాయని అన్నారు. అతి తక్కువ ధరలు స్ప్రే చేయడానికి డ్రోన్లు కూడా అద్దెకు ఇవ్వబడతాయని, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో ఎరువులను బుక్ చేసుకున్న వారి ఇంటి వద్దకు సేవలందిస్తామని అన్నారు, అలాగే వంద రూపాయల చే ప్రమాద బీమా చేసిన ఏదైనా ప్రమాదం జరిగితే రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్నందున రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ జోనల్ హెడ్ వినుకొండ మురళీకృష్ణం రాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ మార్కెటింగ్ మేనేజర్ కుమార్ రాజ్, శిల్ప, రాజేందర్, సాంబశివరావు, రత్న కిషోర్, గోపి కిషన్, శ్రీకాంత్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల అంతరాయానికి తెర లేపిన అధికారులు

- కోర్టుఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ సూచనలప్రకారం సర్వే
- ఆక్రమించుకొని అద్దెకిస్తున్న ప్రభుత్వ భూములు
- ఇరిగేషన్ స్థలానికి హద్దులు పెట్టిన అధికారులు
- రెవెన్యూ అధికారులు సర్వే చేసిఇరిగేషన్అధికారులకు అప్పగింత
- ఇప్పటికైనా ఆ భూమిని స్వాధీన పరుచుకుంటారా?





**ఆర్మూర్, సాక్ష్యం జూన్ 13** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ రహదారి64 ప్రక్కన గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖకు చెందిన భూమిని ఆక్రమించుకొనిఅద్దెకిస్తున్న వైనం ఆ స్థలంలో ఎన్నో దుకాణాలు కనబడతాయి అది ప్రభుత్వాన్నిదా ప్రైవేట్ వాళ్లదా అనేది కోర్టుఉత్తర్వుల ద్వారా బయటపడింది ప్రభుత్వ భూములనుఎవరు కూడా ఆక్రమించుకోవడానికి లేదని కోర్టు పేర్కొంది ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న భూ ఆక్రమణ అంతరాయానికి తెర తొలగిపోయింది ఇరిగేషన్ కాలువ డి82/2/1/2 కు సంబంధించిన దాదాపు 21 మీటర్ల పోడువెడల్పుతో 1-38,ఒక ఎకరం ముప్పైఎనిమిది గుంటల భూమి ఆక్రమణకు గురై అద్దెకు నడుస్తుంది గత ఐదు సంవత్సరాల నుండి రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపాలిటీ అధికారులు ఎన్నోసార్లు శ్రమపడి సర్వే చేసి హద్దులు పాతినప్పటికీ అవి ప్రయోజనం లేకుండా పోయాయి ఎంత చేసిన శ్రమవృధాగాపోతుంటే ఈ మూడు శాఖల అధికారులు కూడా విసిగి వేసారి పోయారు.

**భూ అక్రమణా చట్టం(1905) వినియోగిస్తాం**

ప్రభుత్వ భూములు అనుమతి లేకుండా అక్రమంగా ఆక్రమిస్తే భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం ఆక్రమించుకున్న వారిపై పెనాల్టీ వేసి శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఉంది ఆ యొక్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది కనుక ఎవరు కూడా ప్రభుత్వ భూముల అక్రమణా జోలికి వెళ్ళద్దని ప్రభుత్వానికి సంబంధించిన ఇరిగేషన్ స్థలాలు గాని రెవెన్యూ స్థలాలు గాని మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలు గాని ప్రభుత్వానికి చెందినవి ఉంటే వాటి జోలికి పోవద్దని అక్కడక్కడ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల పైన కూడా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేము నడుచుకుంటామని ఎమ్మార్వో సత్యనారాయణ, తెలిపారు. ఈ సర్వే చేపట్టిన వారిలో ఇరిగేషన్ డి ఈ కృష్ణమూర్తి, మండల సర్వేయర్ రత్నాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ దశరథ్,ఇరిగేషన్ ఏఈ, మూడు శాఖల కు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్మినేని కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

బురదరాజకీయాలు చేసిన కూటమి పార్టీలు

వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు కళ్యాణి

**అమరావతి, సాక్ష్యం జూన్ 13** సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్పై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైఎస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టించాలనుకుంటే కుదరదనే విధంగా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టిందని అన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, పత్రికాస్వేచ్ఛను పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ కొమ్మినేని అరెస్ట్పై ఇచ్చిన ఉత్తర్వులను ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. వారి సొంత రెడ్బుక్ రాజ్యాంగాలు చెల్లవు, భారత రాజ్యాంగం ప్రకారమే ఎవరైనా పాలన చేయాలని మరోసారి సుప్రీంకోర్ట్ తన తాజా ఉత్తర్వులతో చెప్పినట్లయ్యిం. ఏపీలో ఏడా పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు. అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెగబడ్డారు. తన అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, సాక్షి మీడియా కార్యాలయాలపై దాడులతో ఒక అరాచకాన్ని సృష్టించారు. అటు-వంటి భయానక పరిస్థితుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ ఈ రోజు వెలువరించిన తీర్పు చంద్రబాబు అరాచకాలకు గొడ్డపెట్టు-. గడిచిన మూడు రోజులుగా మహిళలను అవమానించారనే వక్రీకరణలను ఆపాదిస్తూ వైఎస్సార్సీపీ, వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మ, సాక్షి మీడియా పైనా, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుపైనా చేసిన దుష్ప్రచారం, కూటమి ప్రభుత్వ కుట్రలు సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో మొత్తం దేశమంతా తెలిసింది. ఇటు-వంటి దుర్మార్గానికి పాల్పడిన వారంతా వైఎస్ జగన్, వైఎస్ భారతమ్మకు క్షమాపణలు చెప్పా. ఈ వివాదాన్ని రెచ్చగొట్టేలా చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ ఇప్పటి-కై-నా సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో తన బుద్ధి మార్చుకోవాలి. బాధ్యతాయుతమైన మహిళా మంత్రులు పోలీస్ స్టేషన్లకు వెళ్ళి ఫిర్యాదులు ఇచ్చి, తప్పుడు కేసులు బనాయించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఇటు-వంటి తప్పుడు విధానాలకు పాల్పడినందుకు వారు తమ పదవులకు రాజీనామా చేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లాలి



**ఏర్గట్ల : సాక్ష్యం జూన్ 13** మండలంలోని తొర్తి గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సోమా దేవరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహాలక్ష్మి పథకం 500/- లకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200/- యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్. ఇందిర అమ్మ ఇల్లు, వంటి పథకాలను అర్హులైన అందరికి అందేలా కార్యకర్తలు కృషిచేయాలి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శివాన్నోళ్ల శివకుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే అర్హులు అందరికి రేషన్ కార్డు ఇచ్చి అన్ని సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్క పౌరునికి వివరించి రాబోయే స్థానిక ఎన్నికలలో మంచి మెజారిటీ తో గెలవాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగా ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానం గంగామోహన్, మండల ఉపాధ్యక్షుడు కౌడ బుమేశ్వర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుమన్ గౌడ్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్వాల లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జరం బాను, డాక్టర్ శేఖర్ జంబుక శంకర్, సురేష్, జంబుక రాజన్న, అన్వేష్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్డిఏ టెంటర్లకు ఆమోదం

అధికారులతో సమీక్షలో సిఎం నిర్ణయం

**అమరావతి, సాక్ష్యం జూన్ 13** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లలోని నివాసంలో సీఆర్డీఏ అథారిటీ- 49వ సమావేశం జరిగింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1,450 ఎకరాల్లో మౌక వసతుల కల్పనకు రూ.1,052 కోట్లతో టెండర్ల పిలవడానికి ఆమోదించిం. సీడ్ యాక్సెస్ రోడ్ను నేషనల్ హైవేకు కపేందుకు రూ.682 కోట్లతో టెండరు పిలవాలని నిర్ణయించారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ-నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని పట్టాణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ పర్యటనలో లక్నో లో రివర్ బండ్ ఎలా కట్టారు.. అక్కడ సాడ్ వేస్ట్ ప్లాంట్లు- ఎలా ఉన్నాయనే అధ్యయనం చేశామన్నారు. యూపీ అధికారులు కూడా ఇక్కడకు వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని వివరించారు.

## గోనుగొప్పుల గ్రామంలో పుస్తకాల పంపిణి



**బాల్కొండ ఆర్.సి సాక్ష్యం జూన్ 13** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గోనుగొప్పుల గ్రామంలో ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాలల్లో పుస్తకాల పంపిణి చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో హైస్కూల్ %ఎవీ% సార్ మరియు ప్రైమరి స్కూల్ %ఎవీ% సార్ మరియు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, మరియు గ్రామ వీడీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్

## ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్

క్రికెట్ అభిమానుల ఉత్కంఠను తారాస్థాయికి చేర్చిన ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (%ఔజ%) ఫైనల్ 2025లో, దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా 282 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లార్డ్స్‌లోని బౌలర్లకు స్వర్గధామమైన పిచ్‌పై ఈ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఒక సవాలుగా మారనుంది. ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్ కావడంతో, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం 74 పరుగులతో కలిపి మొత్తం 281 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించుకుంది.మ్యాచ్ మొదటి రెండు రోజులు బౌలర్లదే ఆధిపత్యం. ఇరు జట్ల బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 138 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో కూడా టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిచెల్ స్టార్క్ (58), జోష్ హేజెల్ వుడ్ (17) చివరి వికెట్ కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పి ఆస్ట్రేలియాను గౌరవప్రదమైన స్థితికి చేర్చారు.లార్డ్స్ లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే సాధ్యమైంది. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను, 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను, 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించాయి. ఈ గణాంకాలు దక్షిణాఫ్రికా ముందున్న సవాలును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అయితే, ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపం మారే అవకాశం ఉంది. పిచ్ ఇంకా బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, నాలుగవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి కొంత తేలికపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఈ కఠినమైన లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టిస్తారా, లేదా ఆస్ట్రేలియా తమ బౌలింగ్ పదునుతో డబ్ల్యూటీసీ టైటిల్‌ను నిలబెట్టుకుంటుందా అనేది చూడాలి. తొలి రోజు తరహాలోనే రెండో రోజు కూడా బౌలర్ల హవానే నడిచింది. మొత్తం 14 వికెట్లు నేలకూలాయి. అంతకుముందు 43/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హమ్(111 బంతుల్లో 6 ఫోర్లతో 45), టెంబా బవుమా(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(6/28) ఆరు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. కమిన్స్‌కు తోడుగా మిచెల్ స్టార్క్(2/41) రెండు వికెట్లు తీయగా..జోష్ హాజెల్ వుడ్(1/27)కు ఓ వికెట్ దక్కింది. వర్షం అంతరాయం కలిగించడం సౌతాఫ్రికా కొంపముంచింది. వర్షం అనంతరం పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా మారడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సఫారీ బౌలర్లు నిప్పులు చెరిగారు. దాంతో ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0), స్టీవ్ స్మిత్(13), ట్రావిస్ హెడ్(9), బ్యూ వెబ్‌స్టర్(9), ప్యాట్ కమిన్స్(6) తీవ్రంగా నిరాశపరిచారు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ పోరాడాడు. ఈ జోడీని విడదీసే అవకాశాలను సౌతాఫ్రికా చేజార్చుకుంది. డీఆర్ఎస్‌లను వృథా చేసుకోవడంతో పాటు స్టార్క్ ఇచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోయింది. దాంతో ఆసీస్ గౌరవప్రదమైన స్కోర్ అందుకుంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించాలంటే అద్భుతం జరగాలి. తొలి ఇన్నింగ్స్‌లో 200 పరుగులు చేయలేకపోయినా.. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 200 ప్లస్ లక్ష్యాన్ని అందుకోవడం కష్టమనే చెప్పాలి.

# ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వెనుదిరిగిన గంభీర్

టీమ్ఇండియా ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. జూన్ 20న తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. శుక్రవారం ఇంగ్లాండ్‌తో ఇన్‌ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్ శుక్రవారం భారత్‌కు బయల్దేరాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేస్తున్నట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా, భారత్ హెడ్ కోచ్ గంభీర్ ఇంగ్లాండ్ టూర్ నుంచి భారత్‌కు తిరిగి వచ్చేస్తున్నాడు' అని క్రీడా వర్గాలు మీడియాకు వెల్లడించాయి. కాగా, టీమ్ఇండియా ఆటగాళ్లతోపాటు గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్‌కు బయల్దేరాడు. షెడ్యూల్ ప్రకారం అతడు సిరీస్ ముగిసే దాకా అక్కడే ఉండాలి. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల ఇంతలోనే గంభీర్ తిరుగు ప్రయాణం అయ్యాడు.అయితే రోహిత్, విరాట్ రిటైర్మెంట్ అవ్వడం వల్ల సీనియర్లు లేకుండానే యువ కెప్టెన్ గిల్ సారథ్యంలో భారత్ ఈ సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కూడా తిరిగి వస్తుండడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.

భారత టెస్టు జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్





# అందరి దృష్టి భారత.. బ్యాటింగ్ లైనప్ పైనే..

## ఇంగ్లాండ్ తో 20 నుంచి లీడ్స్ లో తొలి టెస్టు

ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ 2025-27 సైకిల్ ను ఈసారి విదేశాల్లో భారత్ ప్రారంభించబోతోంది. ఐదు టెస్టుల సిరీస్ తో ప్రతిష్టాత్మక పోరును మొదలు పెట్టనుంది. ఇంగ్లాండ్ తో ఈనెల 20 నుంచి లీడ్స్ మైదానంలో జరిగే తొలి టెస్టు ద్వారా చాలెంజింగ్ టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఇక ఈ సారి దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే టీమిండియా ఈ టూర్ చేస్తోంది. పేపర్ పై అంత అనుభవం లేకుండా కనిపిస్తున్న భారత జట్టులో ప్రతిభకు కొదువలేదు. ఇప్పటికే దేశవాళీతోపాటు వివిధ రకాల ఎన్నో మ్యాచ్ ల్లో రాణించిన అనుభవం భారత్ సొంతం. అయితే ఈ సిరీస్ లో అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే ఉంది. సరికొత్తగా ప్రారంభం కాబోతున్న ఈ లైనప్ లో ఎవరెవరు ఆడాలో, ఇప్పటికే పలువురు దిగ్గజాలు సూచనలు చేశారు. తాజాగా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప.. ఇంగ్లాండ్ లో బరిలోకి దిగబోయే భారత బ్యాటింగ్ లైనప్ పై వ్యాఖ్యానించాడు. ఒక ఓపెనర్ గా యశస్వి జైస్వాల్ ఖాయం కాగా, ప్రస్తుత టూర్లో సత్తా చాటిన సీనియర్ బ్యాటర్ లోకేశ్ రాహుల్ ను జైస్వాల్ కు తోడుగా ఓపెనింగ్ చేయించాలని సూచిస్తున్నాడు. ప్రస్తుత టూర్లో ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో ఒక సెంచరీ, ఫిఫ్టీతో సత్తా చాటాడు. అలాగే గతంలో ఇంగ్లాండ్ తోపాటు ఆసీస్ లోనూ రాణించిన అనుభవం అతని సొంతమని చెప్పాడు. ఇక నెంబర్ త్రీలో ఐపీఎల్లో విశేషంగా రాణించిన సాయి సుదర్శన్ ను తీసుకోవాలని సూచిస్తున్నాడు. దీంతో టాప్ త్రీ బలంగా ఉంటుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో నెంబర్లో కెప్టెన్ శుభమాన్ గిల్, ఐదో స్థానంలో అనుభవం గల కరుణ్ నాయర్ ను ఆడించాలని సూచించాడు. అప్పుడే బ్యాటింగ్ లో స్థిరత్వం ఉంటుందని పేర్కొన్నాడు. ఇక ఆరో నెంబర్లో డాషింగ్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ను బరిలోకి దించాలని పేర్కొన్నాడు. ఇక ఏడో స్థానంలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని ఆడించాలని సూచించాడు. పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ గా ఆడిస్తే, అటు నాలుగో పేసర్ గానూ, ఇటు బ్యాటింగ్ లోనూ డెప్త్ ఉంటుందని పేర్కొన్నాడు. ఎనిమిదో స్థానంలో వెటరన్ స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను ఆడించాలని సూచించాడు. దీంతో కుల్దీప్ యాదవ్ ను పక్కన పెట్టాలని పేర్కొన్నాడు. ఇక పేస్ బాధ్యతలను జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలకు అప్పగించాలని, వీరికి తోడుగా నాలుగో పేసర్ గా నితీశ్ ఉంటాడని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ పరిస్థితులకు ఇదే బెస్ట్ బ్యాటింగ్ లైనప్ అని విశ్వాసం వ్యక్తం చేశాడు. తాజా లైనప్ తో జట్టు సమతూకంతో ఉందని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా అటు కోచ్ గౌతం గంభీర్, ఇటు కెప్టెన్ గిల్ ఆలోచలకు తగిన ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉంటుందో తెలియాలంటే మరో వారం రోజులు ఆగక తప్పని పరిస్థితి నెలకొంది.

# 'హ్యాండిల్డ్ ది బాల్' వివాదం!

ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న ఫైనల్లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. 'హ్యాండిల్డ్ ది బాల్' వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ బెడింగ్‌హామ్ తన ప్యాడ్‌లో ఇరుక్కున్న బంతిని చేత్తో కిందపడేయడం వివాదాస్పదమైంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఔటంటే.. మరికొందరు నాటౌట్ అని కామెంట్ చేస్తున్నారు.గురువారమైన రెండో రోజు ఆటలో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా బ్యూ వెబ్‌స్టర్ వేసిన 49వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని వెబ్‌స్టర్ ఆఫ్ స్టంప్ లైన్‌లో వేయగా.. బెడింగ్‌హామ్ డిఫెన్స్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతి బెడింగ్‌హామ్ ప్యాడ్‌లో ఇరుక్కుంది. ఆ బంతి కిందికి వచ్చే అవకాశం ఉండటంతో ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ క్యాచ్ కోసం ప్రయత్నించాడు. కానీ బెడింగ్‌హామ్ బంతిని చేత్తో తీసి కిందపడేసాడు. దాంతో ఆసీస్ ఆటగాళ్లు 'హ్యాండిల్డ్ ది బాల్' గురించి అప్పీల్ చేశారు. అయితే అంపైర్లు నాటౌట్‌గా ఇచ్చారు. అప్పటికే బంతి డెడ్ బాల్ అయిందని స్పష్టం చేశారు.క్రికెట్ నియమాల ప్రకారం బంతి బ్యాటర్ ప్యాడ్లలో లేదా దుస్తుల్లో ఇరుక్కుంటే డెడ్ బాల్‌గా పరిగణిస్తారు. బ్యాటర్ పట్టుకున్నా నాటౌట్‌గానే ఇస్తారు. అయితే రిప్లేలో బంతి కిందపడేసే క్రమంలో బెడింగ్‌హామ్ బంతిని పట్టుకోవడం వివాదమైంది. బంతి డెడ్ అయినప్పుడు కాకుండా కదులుతూ ఉన్న సమయంలో పట్టుకున్నాడని, ఔటేనని కొంతమంది వాదిస్తున్నారు. బ్యాటర్ ఉద్దేశపూర్వకంగా చేతితో బంతిని అడ్డుకుంటే హ్యాండిల్డ్ ది బాల్ రూల్ కింద ఔటిస్తారు. బ్యాటర్ బంతి వికెట్ల వైపు వెళ్లకుండా అడ్డుకోవడం లేదా ఫీల్డర్ క్యాచ్ పట్టకుండా చేస్తే ఈ రూల్ కింద ఔట్ ఇస్తారు. బ్యాటర్ తన శరీరాన్ని గాయం నుంచి రక్షించుకోవడానికి బంతిని చేతితో తాకితే మాత్రం ఔటివ్వకుండా మినహాయింపు ఇస్తారు. గతంలో 'హ్యాండిల్డ్ ది బాల్' అనేది క్రికెట్ నిబంధనల్లో ఒక ప్రత్యేకమైన ఔట్(లా 33) పద్ధతిగా ఉండేది. 2017లో %వీజజ% (మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్) ఈ రూల్‌ను సవరించింది. ఈ రూల్‌ను అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్(లా 37) అనే నియమంలో విలీనం చేసింది. ఈ రూల్ ప్రకారం బంగ్లాదేశ్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ ఒక మ్యాచ్‌లో ఔటయ్యాడు. బౌలర్ వేసిన బంతిని డిఫెండ్ చేసిన తర్వాత, అది వికెట్ల వైపు వెళ్లకుండా అతను చేతితో అడ్డుకున్నాడు.



# టీ20 ఇన్నింగ్స్‌లో కొత్త ప్రపంచ రికార్డు

## సూర్యవంశీ, గేల్ రికార్డ్‌లను బ్రేక్ చేసిన పై అలెన్

**మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. టోర్నమెంట్‌లోని మొదటి మ్యాచ్‌లోనే న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ ఫిన్ అలెన్ సంచలనం సృష్టించాడు. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ తరపున వాషింగ్టన్ ఫ్రీడమ్ పై అలెన్ కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేసి, టీ20 క్రికెట్ చరిత్రలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ అసాధారణ ఇన్నింగ్స్‌తో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ 123 పరుగుల భారీ తేడాతో వాషింగ్టన్ ఫ్రీడమ్ ను చిత్తు చేసింది.ఫిన్ అలెన్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం అతను బాదిన సిక్సర్ల సంఖ్య. అలెన్ 19 సిక్సర్లు కొట్టి, టీ20 ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రిస్ గేల్ (18 సిక్సర్లు) రికార్డును అధిగమించాడు.**

2017లో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో రంగపూర్ రైడర్స్ తరపున క్రిస్ గేల్ ఈ రికార్డును నెలకొల్పగా, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ కూడా 2024లో 18 సిక్సర్లతో ఈ రికార్డును సమం చేశాడు. ఇప్పుడు ఫిన్ అలెన్ 19 సిక్సర్లతో వారిద్దరినీ అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అలెన్ తన 150 పరుగులను కేవలం 49 బంతుల్లోనే సాధించి, టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 150 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు డెవాల్డ్ బ్రేవిస్ (52 బంతులు) పేరిట ఉండేది.ఫిన్ అలెన్ 151 పరుగుల ఇన్నింగ్స్ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదైంది. గతంలో నికోలస్ పూరన్ 2023 ఫైనల్ లో చేసిన 137 పరుగులే అత్యధికం. కేవలం 34 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన సెంచరీని నమోదు చేశాడు. ఇది టీ20 ఫ్రాంచైజీ లీగ్ లలో క్రిస్ గేల్ (30 బంతులు, ఐపీఎల్ 2013) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్ పుణ్యమా అని 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. ఇది చరిత్రలో అత్యధిక టీమ్ స్కోరుగా నిలిచింది. అమెరికా గడ్డపై టీ20 మ్యాచ్ లో 200 పరుగుల మార్కును దాటిన తొలి జట్టుగా యునికార్న్స్ నిలిచింది. 123 పరుగుల తేడాతో గెలిచిన శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్, %మీజ% చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతో విజయం సాధించిన జట్టుగా రికార్డు సృష్టించింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ కు కెప్టెన్ గా వ్యవహరించిన గ్లెన్ మాక్స్ వెల్, అలెన్ బ్యాటింగ్‌ను అభినందించాడు. పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా ఉందని, బౌండరీలు చిన్నవిగా ఉన్నాయని, కానీ అలెన్ ఆధిపత్యం తమ ప్రణాళికలను దెబ్బతీసిందని పేర్కొన్నాడు. ఫిన్ అలెన్ ఈ రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ తో మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. రాబోయే మ్యాచ్ లలో మరిన్ని అద్భుత ప్రదర్శనలను ఆశించవచ్చు.



## ఓటమికి ఒకర్ని నిందించను: శ్రేయస్ అయ్యర్

ముంబై టీ20 ప్రీమియర్ లీగ్ ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ సారథ్యం వహించిన సోబో ముంబై ఫాల్కన్స్ ఓటమిపాలైంది. 9 రోజుల వ్యవధిలోనే కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రెండు ఫైనల్ మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూశాడు. ఈ నెల 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ నడిపించిన పంజాబ్ కింగ్స్ ఓటమిపాలైన విషయం తెలిసిందే.ఇక గురువారం జరిగిన ముంబై ప్రీమియర్ టీ20 లీగ్ ఫైనల్లో ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ చేతిలో శ్రేయస్ నడిపించిన ముంబై ఫాల్కన్స్ జట్టు ఓటమిపాలైంది. ఈ రెండు ఫైనల్లోనూ శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గా విఫలమయ్యాడు. టీ20 ఫార్మాట్‌లో అద్భుతమైన కెప్టెన్‌గా ప్రశంసలు అందుకుంటున్న అయ్యర్.. కీలక మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో రాణించలేక విమర్శల పాలవుతున్నాడు.తాజా ఫైనల్లో శ్రేయస్ అయ్యర్(17 బంతుల్లో 12) వైఫల్యంతో ముంబై ఫాల్కన్స్ జట్టు 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఫాల్కన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 157 పరుగులే చేసింది. అనంతరం ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ 19.2 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు చేసి గెలుపొందింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. అయితే ఈ ఓటమికి జట్టులో ఏ ఒక్కర్ని నిందించలేనని స్పష్టం చేశాడు. 'ఈ ఓటమికి ఒకర్ని నిందిస్తూ.. ఓ ప్రత్యేకమైన సంఘటన కారణమని నేను చెప్పాలనుకోవడం లేదు. ఓవరాల్‌గా మా జట్టు ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. ఫైనల్‌కు చేరే క్రమంలో మేం ఒక్క మ్యాచ్ కూడా ఓడలేదు. ఫైనల్లోనే ఓటమిపాలయ్యాం. ఈ టోర్నీ మేం ఓడించి ఒకే ఒక్క మ్యాచ్. కాబట్టి ఈ ఓటమికి నేను ఎవర్నీ నిందించలేను.అలా చేస్తే ఓ ఆటగాడికి వెన్ను పోటు పొడిచినట్లు అవుతుంది. అలా చేయడం నాకు ఇష్టం ఉండదు. ఫైనల్లో ఓడిన తర్వాత నిరాశకు గురవ్వడం సర్వసాధారణం. ఈ ఓటమి మా ఆటగాళ్లకు బాధ కలిగించి ఉంటుంది. కానీ వచ్చే ఏడాదికి ఈ ఓటమి అదనపు ప్రేరణగా.. ఆత్మవిశ్వాసంగా మారుతుంది. మా కుర్రాళ్లు వారి ప్రదర్శన పట్ల గర్వపడాలి



# హీరోలు అవసరం లేదు, కంటెంట్ ఈజ్ కింగ్ అని "వైల్డ్ బ్రీత్" సినిమా ప్రూవ్ చేస్తుంది

కంటెంట్ బాగుంటే చిన్న చిత్రాలు కూడా మంచి సక్సెస్ అందుకుంటాయని, హీరోలు అవసరం లేదని అన్నారు ప్రముఖ నటుడు శివాజీ రాజా. రేవు వంటి మంచి మూవీని నిర్మించిన ప్రొడక్షన్ హౌస్ సంహిత్ ఎంటర్ టైన్ మెంట్స్ లో మరో ఇంట్రెస్టింగ్ మూవీ వైల్డ్ బ్రీత్ ను ఈ రోజు యంగ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి హరినాథ్ పులి దర్శకత్వం వహిస్తున్నారు. డా.మురళీ చంద్ గింజుపల్లితో కలిసి పర్వతనేని రాంబాబు నిర్మిస్తున్నారు. వైల్డ్ బ్రీత్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ నటుడు శివాజీ రాజా చేతుల మీదుగా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్ అతిథులుగా హాజరయ్యారు. పలువురు పాత్రికేయ మిత్రుల సమక్షంలో వైల్డ్ బ్రీత్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ కార్యక్రమం సందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలోనటుడు శివాజీ రాజా మాట్లాడుతూ – నాకు ఎంతో సన్నిహితులైన మీడియా మిత్రులు ఉన్నారు. నేను కెరీర్ ప్రారంభం నుంచీ వారితో స్నేహం చేస్తున్నా. అలాంటి మీడియా మిత్రుల్లో ఒకరైన పర్వతనేని రాంబాబు నిర్మాతగా వైల్డ్ బ్రీత్ సినిమా చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ మధ్య కంటెంట్ ఉన్న చిన్న చిత్రాలెన్నో విజయాలు సాధిస్తున్నాయి. వైల్డ్ బ్రీత్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా బాగున్నాయి. పర్వతనేని రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ఆయన నిర్మాతగా ఎన్నో చిత్రాలు చేయాలని కోరుకుంటున్నా. అలాగే దర్శకుడు హరినాథ్ పులి మంచి పేరు తెచ్చుకోవాలి. స్టార్స్ అవసరం లేదు. స్టార్స్ వెంట పడటం కాదు కథ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు అన్నారు.



నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ – పర్వతనేని రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన పుట్టినరోజున ఈ వైల్డ్ బ్రీత్ సినిమా ఫస్ట్ లుక్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మన మీడియా ఫ్రెండ్స్ లో బీఏ రాజు గారు నిర్మాతగా మంచి పేరు తెచ్చుకున్నారు. రాంబాబు కూడా అలాగే ప్రొడ్యూసర్ గా ఎదగాలి. దర్శకుడు హరినాథ్ పులి చిన్నవాడు. అలాగే ఒదిగి ఉండి కష్టపడితే తప్పకుండా పైకి వస్తాడు. వైల్డ్ బ్రీత్ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ – మన మిత్రుడు రాంబాబు ప్రొడ్యూసర్ గా వైల్డ్ బ్రీత్ అనే ఇంట్రెస్టింగ్ మూవీని మన ముందుకు తీసుకొస్తున్నారు. ఇన్ని రోజులు పాత్రికేయుడిగా మమ్మల్ని ప్రశ్నలు అడిగాడు. ఇప్పుడు ప్రొడ్యూసర్ గా మారి తను నిర్మాత అనుభవాలు తెలుసుకుంటాడు. రేవు అనే మంచి చిత్రాన్ని ఇప్పటికే తను చేశాడు. ఈ వైల్డ్ బ్రీత్ సినిమా కూడా సక్సెస్ కావాలి. మీడియా మిత్రులంతా ఈ సినిమాకు మీ పూర్తి సపోర్ట్ అందించాలి అన్నారు.
నిర్మాత పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ – ఈ రోజు నా పుట్టినరోజు మీడియా మిత్రులు సన్నిహితులు పెద్దలు ఎంతోమంది విశెస్ చెప్పి ఇదొక ప్రత్యేకమైన రోజుగా మార్చారు. నాకు అన్ని విధాలా సహకరిస్తున్న మా నిర్మాత డా॥ మురళి గింజుపల్లి గారు నన్ను నమ్మి అంతా నాకు అప్పగించారు. అంతే నమ్మకంగా అయనకు మంచి పేరు వచ్చే సినిమా ఆయనకు ఇస్తాను. నెక్స్ట ఈవెంట్ లో ఆయన వుంటారు. నిన్న గౌరవనీయ సీఎం చంద్రబాబు గారిని కలిశాను. ఆయనకు మా వైల్డ్ బ్రీత్ మూవీ గురించి వివరించాను. త్వరలోనే అపాయింట్ మెంట్ ఇచ్చి పిలుస్తాను అన్నారు. అడ్వాన్స్డ హ్యాపీ బర్త్ డే చెప్పారు. అది నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. శివాజీ రాజా అన్నగారిని పిలవగానే మా కార్యక్రమానికి వచ్చారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే మా ప్రసన్నగారు నన్ను సొంతమనిషిలా చూసుకుంటారు. రామసత్యనారాయణ గారు ఎప్పుడూ సపోర్ట్ చేసేందుకు రెడీగా ఉంటారు. ప్రభు గారు అన్ని విషయాల్లో సహాకారం మరవ లేనిది. మా మీడియా మిత్రులు చాలామంది ఈ ఈవెంట్ కు రావడం సంతోషంగా ఉంది. వైల్డ్ బ్రీత్ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంటోంది. హరినాథ్ పులి దర్శకుడిగా ఈ చిత్రంతో తానేంటో నిరూపించుకుటాడు అన్నారు.దర్శకుడు హరినాథ్ పులి మాట్లాడుతూ – నాకు ఈ వైల్డ్ బ్రీత్ సినిమా డైరెక్షన్ చేసే అవకాశం ఇచ్చి సపోర్ట్ చేస్తున్న మా ప్రొడ్యూసర్స్ డా.మురళీ చంద్ గింజుపల్లి, పర్వతనేని రాంబాబు గారికి థ్యాంక్స్. ఈ రోజు పర్వతనేని రాంబాబు గారి బర్త్ డే. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. వైల్డ్ బ్రీత్ ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ. షూటింగ్ తుది దశలో ఉంది. ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం. అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు శివ మల్లాల, నారాయణరాజు, హేమసుందర్, కేశవ, శక్తిమాన్, రాధాకృష్ణ, మూర్తి మల్లాల తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి పర్వతనేని రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుకను విజయంవంతం చేయాలి : ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

### జూన్ 14న హైటెక్స్ వేదికగా అంగరంగవైభవంగా జరగనున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక 2024 అవార్డ్స్‌తో పాటు 2014 నుంచి 2023 వరకు ప్రతి ఏడాది నుంచి మూడు ఉత్తమ చిత్రాలకు అవార్డ్స్ అందజేయనున్న తెలంగాణ ప్రభుత్వం

కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్స్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జూన్ 14న అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోవడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం



భట్టి విక్రమార్క గారు, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి గారు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు గారు, అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. తప్పకుండా జూన్ 14న హైటెక్స్ వేడుక తారళ తళుకులతో ప్రకాశవంతం కాబోతుంది. కాగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ " ఈ నెల 14న హైటెక్స్ వేదికగా తెలంగాణ గద్దరు అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది. 14 సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయాలసిన బాధ్యత సినీ పరిశ్రమపై కూడా ఉంది. ఆ రోజు కార్యక్రమానికి ఐ అండ్ పీఆర్ ద్వారా లైవ్ ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఈవెంట్ అందరికి రీచ్ అవ్వాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. సాయంత్రం ఆరు గంటలకు ఈ వేడుక ప్రారంభం కానుంది. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల్లో ప్రతి ఏడాది నుంచి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి వాటికి ఈ వేడుకలో అవార్డులు అందిస్తున్నాం. ప్రతి సంవత్సరానికి సంబంధించి ఎంపికైన మూడు ఉత్తమ చిత్రాలకు పనిచేసిన హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాతలకు అందిస్తున్నాం. ఇలాంటి ఓ మంచి సాంప్రదాయాన్ని గద్దర్ ఫిల్మ్ అవార్డులతో ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ సాంకేతిక నిపుణులకు కూడా అవార్డులు అందజేస్తున్న సంగతి తెలిసిందే. 14 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ వేడుకను తెలుగు సినీ పరిశ్రమలోని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.



## పాజిటివ్ బజ్‌తో జూన్ 13న ZEE5 ప్రీమియర్‌కు సిద్ధంగా ఉన్న 'DD నెక్స్ట్ లెవల్'

ZEE5లో హర్రర్–కామెడీ జానర్‌లో తెరకెక్కిన 'డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్' జూన్ 13న ప్రీమియర్ కావడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. ట్రైలర్, ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందనను దక్కించుకున్నాయి. ఈ చిత్రంలోని కామెడీ, హారర్ ఎలిమెంట్స్ ఇప్పటికే థియేటర్లో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. సంతానం, సెల్వరాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, గీతిక తివారీ నటించిన ఈ చిత్రం ఇక ఇప్పుడు ZEE5లోకి రాబోతోంది. DD నెక్స్ట్ లెవల్ జూన్ 13 నుండి ZEE5లో ప్రత్యేకంగా ప్రసారం కానుంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఈ చిత్రాన్ని చూడొచ్చు.
డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్ కథ అంతా కూడా సినీ విమర్శకుడు కిస్సా (సంతానం) చుట్టూ తిరుగుతుంది. అతను అసాధారణ దర్శకుడు హిచ్‌కాక్ ఇరుధయరాజ్ (సెల్వరాఘవన్) ప్రైవేట్ స్క్రీనింగ్‌లోకి రావడం, అక్కడే చిత్రంలో ఇరుక్కుపోయి బయటకు వచ్చేందుకు ప్రయత్నించడం వంటి కామెడీ, హారర్ అంశాలతో అద్యంతం వినోద భరితంగా సాగుతుంది. కిస్సా తనకు దొరికిన ఆధారాలను డీకోడ్ చేస్తూ బయటకు ఎలా వచ్చారన్నదే ఆసక్తికరంగా సాగుతుంది. జూన్ 13 నుండి ZEE5లో ప్రత్యేకంగా 'DD నెక్స్ట్ లెవల్' ప్రసారం కానుంది. అందరూ తప్పకుండా వీక్షించి ఎంజాయ్ చేయండి.

## విజయ్ ఆంటోనీ 'మార్గన్' తెలుగు హక్కుల్ని దక్కించుకున్న ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్

### ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ ద్వారా విజయ్ ఆంటోనీ 'మార్గన్' చిత్రం తెలుగులో విడుదల

హీరోగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా ఇలా మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోని ఎప్పుడూ ఆడియెన్స్‌ను కొత్త పాయింట్‌తో ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు. ఆయన



నటిస్తూ, నిర్మించిన నూతన చిత్రం 'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ–క్రైమ్ థ్రిల్లర్ గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్ విలన్‌గా పరిచయం అవుతున్నారు.

రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. మళ్లీ విజయ్ ఆంటోని ఓ డిఫరెంట్ కాన్సెప్ట్, కొత్త పాయింట్‌ను టచ్ చేశారని ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ఇక ఇలాంటి కొత్త కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్ని అందించడంలో సురేష్ ప్రొడక్షన్స్ ముందుంటుందన్న సంగతి తెలిసిందే. 'మార్గన్' మీదున్న నమ్మకంతో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు. జూన్ 27న ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు హీరో, నిర్మాత విజయ్ ఆంటోని సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్ బాబు కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి యువ.ఎస్ సినిమాటోగ్రఫర్‌గా, విజయ్ ఆంటోని స్వయంగా సంగీతం సమకూర్చగా.. రాజా.ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు.

## గ్లామరస్ ఫోటోలతో సోషల్‌మీడియాని షేక్ చేస్తున్న తెలుగమ్మాయి కావ్య కళ్యాణ్ రామ్

కావ్య కళ్యాణ్ రామ్..ఈ పేరుకి కొత్తగా పరిచయం అవసరం లేదు....బాల నటిగా గంగోత్రి, ఠాగూర్, బాలు, బన్ని వంటి సూపర్‌హిట్ చిత్రాలలో స్టార్ హీరోలందరితో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది..ఇక దిల్ రాజు బేనర్‌లో వచ్చిన మసూద చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైంది కావ్య కళ్యాణ్ రామ్. హీరోయిన్‌గా కూడా మొదటి సినిమాతోనే బంపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్‌లో వచ్చిన బలగం సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. బలగం సినిమాలో కావ్య నటన తెలుగు ప్రేక్షకులకి మరింత దగ్గర చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు..



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే కావ్య, తన గ్లామర్ ఫోటోషూట్స్ ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఈ తెలుగు అమ్మడు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన ఫోటోలు మరోసారి హాట్ టాపిక్ అయ్యాయి. రెడ్ కలర్ డ్రెస్‌తో ఉన్న కావ్య ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.
ఈ ఫోటోలో ఆమె క్యూట్ అండ్ గ్లామరస్ లుక్ అభిమానులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇక పాజిటివ్ కామెంట్లతో ఆమెను మెచ్చుకుంటున్న అభిమానులు, ఆమెను త్వరలోనే మరిన్ని సినిమాలలో చూడాలని ఆశిస్తున్నారు. ప్రస్తుతం కావ్య కళ్యాణ్ రామ్ రెండు ప్రాజెక్ట్స్‌తో మన ముందుకు రానుంది. అతి త్వరలోనే వాటి విశేషాలను తెలుపనున్నారు మేకర్స్..

## టీజర్ వచ్చేస్తోంది "డ్యూడ్"

### పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో త్రిభాషా చిత్రం "డ్యూడ్"

మల్టీ టాలెంటెడ్ తేజ్ నటిస్తూ కన్నడ – తెలుగు – మలయాళ



భాషల్లో దర్శకత్వం వహిస్తున్న త్రిభాషా చిత్రం "డ్యూడ్". ఫుట్ బాల్ నేపథ్యంలో బలమైన భావోద్వేగాలతో సాగే ఈ చిత్రాన్ని ఫుట్ బాల్ ప్రేమికుడైన స్వర్గీయ కన్నడ సూపర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ కు అంకితం చేస్తున్నారు. 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న "డ్యూడ్" చిత్రం టీజర్ త్వరలో విడుదల చేయనున్నారు!!

హీరో కమ్ డైరెక్టర్ తేజ్ మాట్లాడుతూ... "హీరోగా, డైరెక్టర్ గా 'డ్యూడ్" చిత్రం ఔట్ పుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. రష్ చూసుకుంటుంటేనే చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. ఎప్పుడెప్పుడు ఆడియన్స్ తో కలిసి థియేటర్స్ లో సినిమా చూసుకుంటామా అని చాలా ఆత్రంగా ఉంది. సినిమా ఇంత బాగా రావడానికి కారకులైన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. త్వరలో టీజర్ రిలీజ్ చేసి, అప్పటి నుంచి ప్రచార కార్యమాలు ముమ్మరం చేస్తాం" అని అన్నారు!!

రంగాయన రఘు ఫుట్ బాల్ కోచ్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఇదే ఏడాదిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఏక కాలంలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది!!

ఈ చిత్రంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న రాఘవేంద్ర రాజ్ కుమార్... ఈ చిత్రానికి 'స్క్రిప్ట్ కన్సల్టెంట్'గా కూడా వ్యవహరించడం విశేషం. శాన్య కావేరమ్మ, మేఘ, మోహిత, ధృతి, అనర్ఘ్య, దిపాలి పాండే, సిరి, ఎవాంజిలిన్, సోను తీర్ధ గౌడ్, యశశ్విని, మెర్సి, మోనిష... ఫుట్ బాల్ అంటే పడి చచ్చే ధీర వనితలుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సుందర్ రాజా, స్పర్శ రేఖ, విజయ్ చెందూర్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు!! పనోరమిక్ స్టూడియోస్ పతాకంపై ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్ – అప్పాజీ, "జింకే మారి" ఫేమ్ ఎమిల్ మహమ్మద్ సంగీత సారథి. "అలా మొదలైంది" ఫేమ్ ప్రేమ్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. నిర్మాణం: పనోరమిక్ స్టూడియోస్, కథ – స్క్రీన్ ప్లే – దర్శకత్వం: తేజ్!!

## రఘుకుంచే జన్మదినం సందర్భంగా "గేదెలరాజు కాకినాడ తాలూకా "ఫస్టలుక్...

సంగీత దర్శకుడు, నటుడు, సింగర్ రఘు కుంచే టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం
'గేదెల రాజు'.
కాకినాడ తాలూకా '.
"చూస్తే ఒకటే నిజం చూడకపోతే వంద అనుమానాలు"
అనే ఒక నిజాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు చిత్రయూనిట్. శుక్రవారం రఘు జన్మదినం సందర్భంగా ఫస్టలుక్‌ను విడుదల చేశారు. ఫస్టలుక్‌లో ఎంతో ఫెరోసియష్ గా కనిపిస్తున్నారాయన. మోటూరి టాకీస్ పతాకంపై రఘుకుంచే సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756